Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 167 హైదరాబాద్ మంగళవారం 27 -02 - 2024 పేజీలు: 8




## ఆ శాఖల అధికారులను వెంటనే బదిలీ చేయాలి

### - సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** టీఎస్ఎండీసీతో పాటు గనుల శాఖల్లో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి తిష్ట వేశారని, ఆ శాఖల్లో కొందరిపై ఆరోపణలున్నాయని, వారిని వెంటనే బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి వాణిజ్య పన్నులు, ఆబ్కారీ, రిజిస్ట్రేషన్లు, రవాణా, గనులు, భూగర్భ వనరుల శాఖ పన్ను వసూళ్లపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సచివాలయంలో సోమవారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పలు కీలక అంశాలపై చర్చించారు. పన్ను వసూళ్లలో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని అన్ని శాఖలు సాధించాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖలో పన్నుల లక్ష్యానికి, రాబడికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఎందుకు ఉందని సీఎం ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గతేడాది వరకు జీఎస్టీ పరిహారం కింద రూ.4 వేల కోట్లకు పైగా చెల్లించేదని, ఆ గడువు ముగియడంతో నిధులు రావట్లేదని రాబడిలో వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

#### మద్యం సరఫరా వాహనాలకు అవి ఉండాల్సిందే..

మద్యం సరఫరా, విక్రయాలకు సంబంధించిన లెక్కల్లో తేడాలు ఉంటున్నాయని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతీ డిస్టిలరీ వద్ద

వివరాలు 2లో

## సమాజంపై నా లక్ష్యం వేరు: భారత్ టెక్స్ సదస్సులో మోడీ



- ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజం కావాలి
- ప్రజల సౌభాగ్యానికి అది దోహదకారి
- మధ్య తరగతి జీవితాల్లో జోక్యం నాకు అయిష్టం
- 'భారత్ టెక్స్' సదస్సులో ప్రధాని మోడీ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ**

ఎటువంటి సమాజం ఉండాలో ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం విస్పష్టంగా ప్రకటించారు. ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజం సృష్టి తన లక్ష్యమని ప్రధాని వెల్లడించారు. అది ప్రజల సౌభాగ్యానికి దోహదకారి అవుతుందని మోడీ సూచించారు. పేదల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉండాలని ప్రధాని అన్నారు. 'ప్రభుత్వ జోక్యం కనీస మాత్రంగా ఉండే సమాజాన్ని మనం సృష్టించవలసి ఉంటుంది. ముఖ్యంగా మధ్య తరగతి జీవితాలలో జోక్యాన్ని నేను ఇష్టపడను' అని మోడీ చెప్పారు.ఢిల్లీలో 'భారత్ టెక్స్ 2024' సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, కనీస మాత్రపు ప్రభుత్వ జోక్యంతో సమాజం సృష్టికి గడచిన పది సంవత్సరాలుగా తాను పోరాడుతున్నానని, వచ్చే ఐదు సంవత్సరాలలో అదే విధంగా చేస్తుంటానని తెలిపారు. దేశంలో సౌభాగ్య కోసం ప్రభుత్వం దోహదపడే ఏజెంట్‌గా వ్యవహరించాలని ఆయన నొక్కిచెప్పారు. ఇతరుల జీవితాలలో జోక్యం చేసుకోవడమనే ప్రభుత్వ అలవాటును తప్పించడానికి గత పది సంవత్సరాలుగా తాను పోరాడుతున్నానని, 'రానున్న ఐదు సంవత్సరాలలో కచ్చితంగా అదే పని చేస్తాను' అని ఆయన చెప్పారు. దేశంలో అతి పెద్ద ప్రపంచ జౌళి సదస్సులలో ఒకటి భారత్ టెక్స్ 2024.

## అధికారంలోకి వస్తే అగ్నీపథ్ రద్దు చేస్తాం: మల్లికార్జున్ ఖర్గే



- పాత రిక్రూట్‌మెంట్ విధానం తెస్తాం
- సాయుధ బలగాల నియామకాల్లో యువతకు 'అన్యాయం'
- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే
- సుమారు 2 లక్షల మంది యువత భవిత అనిశ్చితం
- రాష్ట్రపతి ముర్ముకు ఖర్గే లేఖ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ**

'అగ్నీపథ్' సైనిక రిక్రూట్‌మెంట్ పథకం విషయమై కేంద్ర ప్రభుత్వంపై తన విమర్శల దాడిని కాంగ్రెస్ సోమవారం మరింత ఉద్ధృతం చేసింది. యువ జనులకు 'పూర్తి అన్యాయం' జరుగుతోందని పార్టీ ఆరోపించింది. తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చినట్లయితే పాత రిక్రూట్‌మెంట్ విధానాన్ని తిరిగి తెస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. 'అగ్నీపథ్' పథకాన్ని 2022లో ప్రారంభించగా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో నెగ్గిన దాదాపు రెండు లక్షల మంది యువ జనులకు నియామక పత్రాలు జారీ చేయాలని కాంగ్రెస్ కోరింది. 'అగ్నీపథ్' పథకం కారణంగా సాయుధ బలగాలలో రెగ్యులర్ ఉద్యోగాలు కోరుతున్న యువజనులకు 'ఎంతో అన్యాయం' జరిగిందని ఖర్గే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఒక లేఖలో తెలియజేశారు. వారికి న్యాయం చేకూర్చాలని ముర్ముకు ఖర్గే విజ్ఞప్తి చేశారు.సాయుధ బలగాలలో రెగ్యులర్ నియామక ప్రక్రియ రద్దు వల్ల సుమారు రెండు లక్షల మంది యువజనులకు భవిత అనిశ్చితంగా మారిందని ఖర్గే సాయుధ బలగాల సుప్రీం కమాండర్ అయిన రాష్ట్రపతి ముర్ముకు తన లేఖలో తెలిపారు. 'అగ్నీపథ్ పథకంలో సువిదిత సమస్యలు అనేకం ఉన్నాయి. సైన్యానికి అగ్నీపథ్ 'విస్మయం కలిగించింది' అని, ఇక 'నౌకా, వైమానిక దళాలకైతే అది దిగ్భ్రాంతి కలిగించింది' అని సైనిక దళాల మాజీ అధికపతి జనరల్ ఎంఎం నరవణె రాశారని ఖర్గే తన లేఖలో ముర్ముకు నివేదించారు. 'అంతే కాదు. అదే విధమైన జవాన్ల కేడర్‌ల సృష్టి ద్వారా మన జవాన్ల పట్ల ఆ పథకం వివక్షాపూరితంగా ఉంది.నాలుగు సంవత్సరాల సర్వీస్ అనంతరం అగ్నివీర్‌లలో అధిక సంఖ్యాకులను అనిశ్చిత ఉద్యోగ మార్కెట్‌లోకి విడుదల చేస్తారు. దాని వల్ల సామాజిక సుస్థిరత ప్రభావితం అవుతుందని కొందరు వాదించారు' అని ఖర్గే తన లేఖలో వివరించారు. కాగా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 'ఎక్స్'లో ఖర్గే లేఖను అనుసంధానిస్తూ, 'న్యాయం కోసం పోరాటంలో దేశభక్తి, ధైర్యసాహసాలు పూర్తిగా ఉన్నసైనిక అభ్యర్థులకు మేము దన్నుగా ఉన్నాం' అని తెలిపారు. 'అగ్నివీర్ పథకం తీసుకురావడం ద్వారా లక్షలాది మంది యువజనుల కలలను బిజెపి ప్రభుత్వం ఛిద్రం చేసింది' అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శించారు.

## కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మొద్దు:ఈటల



**తెలంగాణ వీణ/హైదరాబాద్/గజ్వేల్:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, ఇచ్చిన హామీల్లో ఒక్క బస్సు ప్రయాణం తప్ప ఏదీ అమలు కాలేదని, కనుక ప్రజలు మోసపు హామీలు నమ్మొద్దని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కోరారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీ విజయ సంకల్ప యాత్ర సందర్భంగా సోమవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ రాష్ట్రంలోని 17 సీట్లలో పోటీ చేసి 10కి పైగా పార్లమెంట్ స్థానాలు గెలవాలని భావిస్తోందని అన్నారు. . నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 5 క్లస్టర్లలో విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామని తెలిపారు.జహీరాబాద్, కరీంనగర్, చేవెళ్ల, మెదక్ పార్లమెంట్ స్థానాల్లో యాత్ర కొనసాగుతుందని అన్నారు. గజ్వేల్‌లో ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారని, గెలవగానే లక్ష రూపాయలు అదనంగా భూ బాధితులకు ఇస్తాం.. 18 సంవత్సరాల వయసు పైన భూములు కోల్పోయిన వారికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని అన్నారు. ఇళ్లకు పట్టాలు ఇస్తాం, ఇళ్లు కట్టిస్తామని ఓట్లు డబ్బాల పడే వరకు హామీలు ఇచ్చి.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. కేసిఆర్ ఎన్నికల్లో ఓడిపోవచ్చు కానీ ఇవన్నీ వాస్తవ డిమాండ్స్ కాబట్టి వాటిని నెరవేర్చాలని తానే ఈ ప్రభుత్వానికి దరఖాస్తు ఇస్తానని తెలిపారు. మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ఓటు వేశాం కానీ ఈసారి జెండాలు లేవు మోడీకే వేస్తాం అని జనం చెపుతున్నారని అన్నారు.దేశంలో సుభిక్షంగా, సురక్షితంగా బతకాలి అనేది మోడీ సంకల్పం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో

వివరాలు 2లో

## ఆర్టీసీ కుటుంబానికి నా అభినందనలు: సజ్జనార్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మేడారం జాతర ప్రశాంతంగా ముగిసిందని ఆర్టిసి ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. లక్షల సంఖ్యలో భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని తిరిగి క్షేమంగా ఇళ్లకు చేరుకున్నారన్నారు. భక్తులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చిన ఆర్టీసీ కుటుంబానికి అభినందనలు తెలిపారు. శనివారం సాయంత్రంతో జాతర ముగిసింది. మళ్లీ రెండేళ్లకు జాతరకు మళ్లొస్తం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు తిరుగు ప్రయాణమయ్యారు. జాతరపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు. లక్షలాది మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని.. మొక్కులు సమర్పించుకున్నారని తెలిపారు. బస్సుల్లో తిరిగి క్షేమంగా తమ సొంతూళ్లకు చేరుకున్నారన్నారు.అతి తక్కువ సమయంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి.. భక్తులకు అసౌకర్యం కలిగించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీమ్‌ను జాతరలో సిబ్బంది విజయవంతంగా అమలు చేశారన్నారు. ఈ జాతరలో ప్రతి ఒక్క సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వర్తించి.. ఉన్నతస్థాయి వృత్తి నైపుణ్యాన్ని కనబరిచారన్నారు.లక్షలాది మంది భక్తులను జాతరకు చేర్చే కీలకమైన, సంక్లిష్టమైన పనిని సమష్టి కృషితో విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రయాణ సమయంలో భక్తులు ఆర్టీసీ సిబ్బందికి ఎంతగానో సహకరించారని.. పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ప్రజా రవాణా వ్యవస్థను ఆదరిస్తున్నామని, ప్రోత్సహిస్తున్నామని మరోసారి నిరూపించారంటూ కొనియాడారు.

## కాంగ్రెస్‌లోకి తీగల కృష్ణారెడ్డి, అనితారెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అనితారెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపా దాస్ మున్షీ సమక్షంలో వారు సోమవారం కాంగ్రెస్ లో చేరారు. ఇప్పటివరకూ బీఆర్ఎస్ లో కొనసాగిన తీగల కృష్ణారెడ్డి కొంతకాలంగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డిని కలవడంతో త్వరలో ఆయన కాంగ్రెస్ లో చేరతారన్న వార్తలు జోరందుకున్నాయి. తాజాగా ఆ వార్తలను నిజం చేస్తూ ఆయన తన కోడలితో సహా హస్తం గూటికి చేరారు.



# ఆ శాఖల అధికారులను వెంటనే బదిలీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్షలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

### ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం

అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు నగరంలో పలు ప్రాంతాల్లో రహదారులపై కంకర కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారని, అలా కాకుండా నగరంలో వివిధ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాలను అందుకు వినియోగించాలని సూచించారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం రూపొందించాలని సీఎం ఆదేశించారు. వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్ ఉండాలని, అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వకూడదని సీఎం రేవంత్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినందుకుగానూ పలు గనులపై గతంలో జరిమానాలు విధించారని, కేసులు నమోదు చేశారని గుర్తు చేశారు. విధించిన జరిమానాలను వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. గతంలో జరిమానాలు విధించి తర్వాత వాటిని తగ్గించారని, అందుకు కారణాలు ఏమిటో తెలియజేయాలని, దానిపై నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధరణిపై రేవంత్ సర్కార్ శ్వేతపత్రం.. గులాబీ నేతల భూదందానే టార్గెట్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సంచలన నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి తన మార్క్ పాలన కొనసాగిస్తున్నారు. ఓవైపు తనదైన శైలిలో పాలన కొనసాగిస్తూనే.. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీసేందుకు అన్ని రకాలుగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శించిన ప్రతివిషయంపై అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఫోకస్ చేస్తున్నారు. ఇప్పటికే.. కాళేశ్వరం ప్రాజెక్టు, 24 గంటల విద్యుత్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రాలు విడుదల చేసి.. నిజానిజాలు ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. కాగా.. తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేసిన ధరణి పోర్టల్ మీద ఫోకస్ పెట్టారు రేవంత్ రెడ్డి. ఈ క్రమంలోనే ధరణిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు.అయితే.. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ధరణి పోర్టల్.. సమస్యలకు నిలయంగా మారిందని, ఈ పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని గులాబీ నేతలు యథేచ్చగా భూదందాలు కొనసాగించారంటూ తీవ్ర స్థాయిలో రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలంతా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ పోర్టల్ వల్ల రైతుల భూములన్ని




వివాదాల్లో చిక్కుకున్నాయని.. చాలా స్థలాలు అన్యాక్రాంతం అయ్యాయంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఈ పోర్టల్‌నే ఎత్తేస్తామంటూ ప్రకటించారు.కాగా.. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో త్వరలోనే ధరణిపై శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇతర వ్యక్తుల పేర్లపై రిజిస్టర్ అయిన ప్రభుత్వ భూముల వివరాలతో శ్వేత పత్రం ఉండనుందని సీఎంవో వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలకు పాల్పడిన, పాల్పడినట్టు ఆరోపణలు వచ్చిన గులాబీ నేతలే టార్గెట్‌గా ఈ శ్వేతపత్రం ఉండనున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలోనే.. ధరణి పోర్టల్‌పై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ రివ్యూలో రైతులకు ఇబ్బందులు కలగకుండా పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న 2.45లక్షల దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధరణిపై ఏర్పాటైన కమిటీ చేసిన సూచనలకు అనుగుణంగా విధివిధానాలను రూపొందించాలని, రైతులు ఇబ్బందిపడకుండా దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. ధరణీ సమస్యల పరిష్కారానికి మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. మార్చి 1వ తేదీ నుంచి నుంచి 7 వరకు సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# సింగరేణి ఉద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త..

### - ఇక ఒక్కొక్కరికి రూ.కోటి ప్రమాద బీమా

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సింగరేణి ఉద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు వినిపించింది. సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల ప్రమాద బీమా రూ.40 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ. కోటికి పెంచింది రేవంత్ ప్రభుత్వం. అయితే.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రమాద బీమాను 20 లక్షల నుంచి 40 లక్షలకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే.. సుమారు 43 వేల మంది కార్మికులకు కోటి ప్రమాద బీమా పథకం వర్తించనుంది. అయితే.. ఇప్పటి వరకు కేవలం సైనికులకు మాత్రమే ప్రమాద బీమా కోటి రూపాయలు ఉండగా.. ఇక నుంచి సింగరేణి కార్మికులకు కూడా వర్తించనుంది. ఈ మేరకు బ్యాంకర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్ సచివాలయంలో బ్యాంకర్లతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సింగరేణి కార్మిక లోకానికి ఇది చారిత్రాత్మక



రోజని అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర క్రియాశీలకమన్నారు. గత పాలకులు సృష్టించిన సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తున్నామని రేవంత్ పేర్కొన్నారు.గత పదేళ్లలో సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరగలేదని రేవంత్ రెడ్డి తెలిపారు. పదేళ్లలో నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసింది. అయితే.. 2014లో మిగులు బడ్జెట్‌గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడగా.. పదేళ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని విమర్శించారు. తెలంగాణను 7 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. ఇంత వేగంగా ఒక రాష్ట్రాన్ని దివాళా తీయించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేరని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలే ఏడాదికి రూ.70 వేల కోట్లు బ్యాంకులకు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మరోవైపు.. గత ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు నెల చివర్లో చెల్లిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నాలుగో తారీఖునే చెల్లించామని రేవంత్ గుర్తు చేశారు. 15 రోజుల్లోనే రైతు బంధు చెల్లించామన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల ప్రమాద బీమా పథకంపై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రేవంత్ సర్కార్ కీలక ఒప్పందం చేసుకుంది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో.. అకౌంట్ కలిగిన సింగరేణి ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా ఇచ్చేందుకు బ్యాంకు అధికారులు అంగీకరించారు. రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం చెందినా లేదా.. శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బంది అందరికీ ఈ ప్రమాద బీమా పథకం వర్తించనుంది.

# ఇందిరమ్మ రాజ్యం... సంక్షేమ రాజ్యంగా అడుగులు వేస్తోంది

### - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో 43 వేల ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించిన ఈ రోజు కార్మిక లోకానికి సంక్షేమ రాజ్యంలో చారిత్రాత్మకమైన రోజని, ఇందిరమ్మ రాజ్యం సంక్షేమ రాజ్యంగా అడుగులు వేస్తోందన్నారు. కార్మిక లోకానికి కోటి రూపాయల ప్రమాద బీమా దేశంలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యం మాత్రమే అన్నారు.లోకానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి కార్మికులను కాపాడుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా తీసుకొచ్చిందని తెలిపారు.దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ , కాంట్రాక్టు కార్మికులకు 25 లక్షల నుంచి 30 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ప్రారంభించామన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు 30 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సింగరేణి సంస్థ పై రూపాయి భారం పడకుండా 70 వేల మంది కార్మికులకు ప్రమాద బీమా కల్పిస్తున్నామన్నారు. సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకొచ్చిన ఉన్నతమైన కార్యక్రమాన్ని



ప్రజలు అభినందించాలన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మొద్దు:ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ఉంటే అనేక అక్రమాలు జరిగాయని,2జి స్పెక్ట్రమ్ స్కాం, కోల్ మైన్ స్కాం, ఫర్టిలైజర్ స్కాం ఇలా అనేక స్కామ్‌లలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు అరెస్టయి జైలులో ఉన్నారని తెలిపారు. ప్రధాని మోడీ హయాంలో ఎక్కడా ఒక్క స్కామ్ కూడా లేదని అన్నారు. 370 రద్దు, రామాలయ నిర్మాణం, మైనార్టీ మహిళలకు వరమైన ట్రిపుల్ తలాక్ రద్దులాంటి ఎన్నో చారిత్రమకమైన నిర్ణయాలు ప్రజలకు తెలియనివి కావన్నారు. సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్‌ను తు.చ తప్పకుండా ప్రధాని మోడీ అమలు చేస్తున్నారని కొనియాడారు. అందుకే మోడీకి దేశంలో అన్ని వర్గాల,రకాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఖతమైన పార్టీ అని, ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.

# ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు..

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. ఫిబ్రవరి 27వ తేదీ మంగళవారం కాంగ్రెస్ పార్టీ.. చేవెళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు రెడీ అయ్యింది. ఈ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ సభలో పాల్గొని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మరో రెండు గ్యారంటీలు.. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను ప్రియాంక గాంధీ ప్రారంభించనున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. అయితే.. కొన్ని కారణాల వల్ల ప్రియాంక గాంధీ పర్యటన రద్ద అయ్యింది. ఈ క్రమంలో ముందుగా నిర్ణయించి నట్లుగానే మంగళవారమే రెండు గ్యారంటీలను ప్రారంభిం చేందుకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రియా ంక గాంధీ సభకు రాకపోయినా.. వర్చువల్‌గా ఈ గ్యారం టీలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం.



# నేనేం తప్పు చేశాను... నన్ను ఎందుకు పక్కన పెట్టారు? : విహెచ్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నేనేం తప్పు చేశాను. నన్ను ఎందుకు పక్కన పెట్టారని కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ హనుమంతరావు ప్రశ్నించారు. ఎంపిగా పోటీ చేసి తీరుతానని, తన మనసులో మాట చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖమ్మంలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్నానని, ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశానని స్పష్టం చేశారు. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి క్యాడర్ తనను అడుగుతున్నారన్నారు. పార్టీ కోసం తన కంటే ఎక్కువ కష్టపడిన వాళ్ళు ఉన్నారా? అని ప్రశ్నించారు.సిఎం రేవంత్ రెడ్డి పై తనకు నమ్మకం ఉందని చెప్పారు. కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్ అడిగితే తన లాంటి సీనియర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. లాస్ట్ టైం కూడా తనకు అన్యాయం జరిగిందని వాపోయారు. మోడీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్లడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్ధరించారని ఆయన విజయ సంకల్ప యాత్ర చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బిజెపి ప్రయత్నిస్తోందని వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు, గుడులు మీ అయ్య జాగీర్లా? అని మండిపడ్డారు.

# ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస రెడ్డిని కలిసిన అకాడమీ సిబ్బంది

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డిని మీడియా అకాడమీ అధికారులు సిబ్బంది నేడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో అకాడమీ చేయవలసిన కార్యక్రమాల గురించి నిశితంగా చర్చించారు చర్చలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ అధికారి పూర్ణచంద్రరావు, లైబ్రరీ వనజ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి: జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు

జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు సోమవారం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిని కలిశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన సందర్భంగా వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను... ముఖ్యంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలకు సంబంధించిన అంశంపై వారు ఆయనతో చర్చించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారమే పేట్ బషీరాబాద్‌కు 38 ఎకరాలను సొసైటీకి ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి వారికి హామీ ఇచ్చారు.



# కుప్పంకు 14 ఏళ్లలో రాని కృష్ణా నీళ్లు.. 57 నెలల్లో తీసుకొచ్చాం: సీఎం జగన్

- కుప్పం బీసీల సీటు.. ఆ సీటును చంద్రబాబు కబ్జా చేశారు





**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** కుప్పంకు కృష్ణ నీళ్లు తీసుకువచ్చామని పది కేవలం వైసిపి కే సాధ్యమైందని తెలుగుదేశం చేయలేని పనిని మేము చేశామని సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు కుప్పంలో సోమవారం జరిగినటువంటి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూమీ బిడ్డ ప్రభుత్వంలో కుప్పంలోని 93.29 ప్రజలకు లబ్ధి చేకూర్చాం అన్నారు.కుప్పం ప్రజలకు డీబీటీ కింద రూ. 1400 కోట్లు అందించాం 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు.. రూ. 535 కోట్ల ఖర్చుతో మరో 2 రిజర్వాయర్లు నిర్మిస్తాం :కుప్పం సభలో సీఎం జగన్ 35 ఏళ్లు ఎమ్మెల్యేగా.. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి సొంత నియోజకవర్గానికి తీసుకురాలేని కృష్ణా నీటిని మీ బిడ్డ కేవలం 57 నెలల్లో తీసుకొచ్చాడని సీఎం జగన్ పేర్కొన్నారు. కొండలు, గుట్టలు దాటుకుని 672 కిలోమీటర్ల పాటు శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీళ్లందించే ఈ గొప్ప కార్యక్రమం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సినదని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో కుప్పానికి నీళ్లిచ్చే కుప్పం బ్రాంచ్ కెనాల్ ఆయనకు ఆదాయ వనరుగా ఉంటే.. మన ప్రభుత్వంలో ప్రజలకు సాగు, తాగు నీరు అందించడమే లక్ష్యంగా పనులు చేసి ఎట్టకేలకు కృష్ణమ్మను కుప్పానికి తీసుకొచ్చామని సీఎం జగన్ పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీ–నీవా కాలువల మీదుగా కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా సీఎం జగన్ కృష్ణా జలాలను కుప్పం నియోజకవర్గానికి విడుదల చేశారు. అంతకు ముందు కృష్ణా జలాలకు సీఎం జగన్ ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలకు 2022, సెప్టెంబరు 23న ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు ప్రకటించారు. హంద్రీ – నీవా సుజల స్రవంతి పథకంలో అంతర్భాగమైన కుప్పం బ్రాంచ్ కెనాల్‌ను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన పూర్తిచేసినట్లు వివరించారు. దీని ద్వారా కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూనే మరింత నీటి స్టోరేజీ కోసం కుప్పంలో తాగు, సాగునీటి కష్టాలకు శాశ్వితంగా చెక్ పెట్టేలా రూ. 535 కోట్ల ఖర్చుతో మరో 5 వేల ఎకరాలకు సాగు నీరందించే రెండు కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు.

## కుప్పం ప్రజల కన్నా తన బినామీల బాగే చంద్రబాబుకు ముఖ్యం

చంద్రబాబు హయాంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ లో లాభాలు వచ్చే పనులు అతి తక్కువ నిధులు ఖర్చయ్యే పనులు మాత్రమే చేశారని సీఎం జగన్ విమర్శించారు. కుప్పంలోని 2 లక్షల మంది ప్రజల కంటే చంద్రబాబు తన పెత్తందారులకు వచ్చే అవినీతి డబ్బే ముఖ్యంగా భావించారన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ నిర్మాణం ప్రారంభదశలో తన వాళ్లకు కాంట్రెక్టులు కట్టబెట్టి అంచనాలు పెంచి తక్కువ డబ్బులు ఖర్చు పెట్టే పనులు మాత్రమే చేసి ఖజానాను దోచుకున్నారని విమర్శించారు. కుప్పానికి నీళ్లు ఇవ్వడానికి కూడా ఆదాయంగా మార్చుకున్న చంద్రబాబును ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబుకు తనపై కోపం వచ్చినప్పుడల్లా పులివెందుల, కడప, రాయలసీమను విమర్శిస్తారు. తాను ఏనాడు కుప్పం ప్రజలను ఒక్క మాట కూడా అనలేదని కుప్పంలో ఉన్నా అమరావతి, వైజాగ్ లో ఉన్నా మీ బిడ్డ ప్రభుత్వం ఎవరిపై ఎలాంటి వివక్ష చూపలేదని, పార్టీలు, కులాలు చూడకుండా పేదలకు సంక్షేమాన్ని అందించామన్నారు. కుప్పంలో ఉన్న ప్రజలు, పేదలు ఎప్పుడూ నా వాళ్లేనని సీఎం జగన్ అన్నారు. కుప్పం ప్రజలకు మనస్ఫూర్తిగా మంచి చేశాం. సంక్షేమం అందించామన్నారు. కుప్పంలో మొత్తం 87,941 వేల కుంటుంబాలు ఉంటే ఈ 58 నెలల పాలనలో 82,039 వేల కుంటుంబాలకు అంటే 93.29 శాతం మందికి ప్రయోజనం అందించామన్నారు. మన ప్రభుత్వంలో రాష్ట్ర మొత్తం మీద నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి రూ. 2.50 లక్షల కోట్లు చేర్చగా.. ఒక్క కుప్పంలోనే రూ. 1400 కోట్లను నా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి చేర్చామని సీఎం జగన్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఎవరి వల్ల మేలు జరిగిందో ఆలోచించాలని ప్రజలను కోరారు.

## కుప్పం బీసీల సీటు.. ఆ సీటును చంద్రబాబు కబ్జా చేశారు.. సీఎం జగన్





చంద్రబాబు సొంత నియోజవర్గంలో చంద్రగిరిలో మంత్రిగా ఉండి 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తే ఏకంగా 17 వేల ఓట్ల తేడాతో చంద్రగిరి ప్రజలు ఆయన్ను ఓడించారు. ఆ తరువాత బీసీలు, పేదలు ఎక్కువగా ఉన్న కుప్పానికి వచ్చి చంద్రబాబు తన ధన బలంతో బీసీ సీటును కబ్జా చేసి కుప్పంలో నియంతలా కొనసాగుతున్నారని సీఎం జగన్ విమర్శించారు. 35 ఎమ్మెల్యేగా గెలిచిన కుప్పంలో కనీసం ఇళ్లు కట్టుకోవాలనే ఆలోచన కూడా చంద్రబాబుకు రాకపోవడం దారుణమన్నారు. సొంత నియోజకవర్గంలోని ప్రజలకే మంచి చేయని వ్యక్తి, చంద్రబాబు వల్ల కుప్పానికే మేలు జరగలేదంటే రాష్ట్రానికి సీఎంగా, కుప్పానికి ఎమ్మెల్యేగా పోటీ పడే అర్హత ఉందా అని సీఎం జగన్ ప్రశ్నించారు. కుప్పానికే మంచి చేయని చంద్రబాబు ఈ రోజు పొత్తుల కుట్రలతో ఎన్నికలకు వస్తున్నారని, మంచి చేసుంటే పొత్తుల అవసరం ఎందుకు వస్తుందనే ప్రశ్నకు మాత్రం చంద్రబాబు సమాధానం చెప్పరని విమర్శించారు. చంద్రబాబు తన మొత్తం రాజకీయ జీవితంలో ప్రజలకు ఏదైనా మంచి చేశారా.. ఒక్క పథకం తీసుకొచ్చారా అంటే లేనేలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. అది కాకుండా బీసీలు అత్యధికంగా ఉన్న కుప్పంలో కూడా బీసీలకు సీటు ఇవ్వకపోవడమే చంద్రబాబు రాజకీయం అంటూ విమర్శించారు. వీటిపై మాట్లాడని చంద్రబాబు తలుపులు బిగించుకుని ప్యాకేజీపై దత్త పుత్రుడితో మాట్లాడతారని విమర్శించారు. చంద్రబాబు వల్ల ఎవరికి మంచి జరిగిందో చెప్పాలని ఒక వేల కాపులకు మంచి చేశారా అని ప్రశ్నించారు. మరి అలా అయితే కాపు నేత వంగవీటి రంగాను హత్య వెనుక ఉన్న చంద్రబాబు సంగతి ఏంటని ప్రశ్నించారు.

## కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికేం ప్రయోజనం.. సీఎం జగన్

కుప్పం నియోజకవర్గానికి 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా, 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబు కనీసం కుప్పం బ్రాంచ్ కెనాల్ పూర్తి చేసి నీళ్లు ఇవ్వలేదంటే.. కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం ఉంటుందో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. 14 ఏళ్లలో జరగని మంచి కేవలం 58 నెలలు పనిచేసిన మీ బిడ్డ ప్రభుత్వంలో జరిగిన అంశం చూడాలని సీఎం జగన్ కోరారు. కుప్పానికి రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ, పోలీస్ సబ్ డివిజన్ ఇచ్చినది మీ జగన్ మాత్రమేనన్నారు. ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గమని చూడకుండా కుప్పానికి నీళ్లిచ్చిన మీ బిడ్డ ప్రభుత్వం పనిచేస్తుందో.. గత టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందో ఆలోచించాలని కోరారు. చిత్తూరు డెయిరీని బాగుచేసి రైతలకు ఆదాయం కల్పించింది మీ బిడ్డ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక వేళ్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరుకు రాకుండా, కుప్పం ప్రజలకు అందుబాటులోకి రాకుండా చేసిన చంద్రబాబేనని సీఎం జగన్ విమర్శించారు. ఇలాంటి మెడికల్ కాలేజీని ప్రారంభించేలా చేసింది మీ జగన్ అన్నారు. కుప్పంలో విద్యుత్ సబ్ డివిజన్లు, ఇంటగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లను నిర్మిస్తున్నది మీ జగన్ మాత్రమేనన్నారు.

## కుప్పం ప్రజలకు చంద్రబాబు చేసింది ఓ పెద్ద సున్నా..

చంద్రబాబు కుప్పం ప్రజలకు చేసింది ఓ పెద్ద సున్నా మాత్రమేనని సీఎం జగన్ విమర్శించారు. కావాలంటే మీ బ్యాంకలకు వెళ్లి గత పేదళ్ల అకౌంట్ స్టేట్మెంట్స్ తీసుకుని చూడండి. గత పదేళ్లలో, ఈ ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి ఎంత ప్రయోజనం వచ్చిందో చెక్ చేసుకోండి నిజం మీకే తెలుస్తుందని ప్రజలకు సీఎం జగన్ సూచించారు. చంద్రబాబు హయాంలో కనీసం ఒక్క రూపాయైనా మీ బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిందేమో చూసుకోవాలని కోరారు. ఈ 57 నెలల కాలంలో ఎన్ని లక్షలు అందుకున్నారో ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. ప్రతి నెలా 1వ తేది ఉదయమే వలంటీర్లు నేరుగా ఇంటికే వచ్చి చిరునవ్వుతో పెన్షన్లు అందిస్తున్నారని దీని కోసం ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు, క్యూ లైన్లు లేవన్నారు. ఇలాంటి స్వచ్ఛమైన వ్యవస్థను చంద్రబాబు తన జీవితంలో క్రియేట్ చేయడం కాదు కనీసం ఆలోచించలేదని విమర్శించారు. మీ ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని కాపాడే ఆలోచనే చంద్రబాబుకు లేదన్నారు. కుప్పం చంద్రబాబు కేవలం 31 వేల మందికి పెన్షన్ ఇస్తే మన ప్రభుత్వంలో 45,374 మంది కుప్పంలో పెన్షన్లు తీసుకుంటున్నారు. పెన్షన్ల కోసం చంద్రబాబు రూ. 200 కోట్లు కూడా ఇవ్వలేదని, మీ బిడ్డ మాత్రం రూ. 500 కోట్లకు పైగా ఇచ్చారని సీఎం జగన్ పేర్కొన్నారు.ఇప్పుడు మనందరి ప్రభుత్వంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రైతు భరోసా ద్వారా 44,640 మంది రైతన్నలకు రూ. 214 కోట్లు అందించామని సగర్వంగా తెలియజేస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో రైతన్నలకు నిధులు కాదు రైతులకు భరోసా.. రైతు భరోసా రెండూ లేవన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం నిర్మించిన 93 గ్రామ, వార్డు సచివాలయాలు కనిపిస్తాయన్నారు. 1400 వలంటీర్లు సేవలు కుప్పం ప్రజలకు లంచాలు, వివక్ష లేని సేవలు అందుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్స్ ఉన్నాయని కుప్పంలో 76 ఉన్నాయి. డ్వాక్రా అక్కచెల్లెమ్మలను రుణాల మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేస్తే మనందరి ప్రభుత్వం డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అండగా రాష్ట్రంలో రూ. 26 వేల కోట్లు అందిస్తే, కుప్పంలో 44,808 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 172 కోట్లు అందించామని సీఎం జగన్ పేర్కొన్నారు.గత ప్రభుత్వం సున్నావడ్డీ ఎగ్గొడితే మన ప్రభుత్వంలో సున్నావడ్డీ కింద రూ. 30 కోట్లు అందించి తోడుగా నిలబడ్డామన్నారు. ఇదే చంద్రబాబు హయాంలో లేని అమ్మఒడి పథకమే లేదని, మీ బిడ్డ ప్రభుత్వంలో అమ్మఒడి కింద కుప్పం నియోజకవర్గంలో 35,951 మంది తల్లులకు రూ. 155 కోట్లు ఇచ్చామని చెప్పడానికి గర్వపడుతున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు మీ బిడ్డ ప్రభుత్వానికి బేరీజు వేయమని ప్రజలను కోరుతున్నాన్నారు. 2014 నుంచి 2019 మధ్య ఇచ్చిన ఇళ్ల పట్టాల సంఖ్య సున్నా 0 అని సీఎం జగన్ అన్నారు. మీ బిడ్డ ప్రభుత్వం ఒక్క కుప్పంలో 15,720 ఇచ్చాం, ఈ నెలలోనే మరో 15 వేల ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొత్తంగా నా అక్క చెల్లెమ్మలకు 30,720 ఇళ్ల పట్టాలు అందుతాయన్నారు.

## కుప్పం నియోజకవర్గానికి నీరందించిందిలా..

కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో 68.466 కిమీ వద్ద క్రాస్ రెగ్యులేటర్ (రామకుప్పం మండలం రాజుపాలెం వద్ద) నుంచి మద్దికుంటచెరువు (2.91 ఎంసీఎఫ్‌టీ), నాగసముద్రం చెరువు (0.25 ఎంసీఎఫ్‌టీ), మనేంద్రం చెరువు (13.78 ఎంసీఎఫ్‌టీ), తొట్లచెరువు (33.02 ఎంసీఎప్‌టీ)లకు సీఎం జగన్ కృష్ణాజలాలను విడుదల చేశారు. ఆ తర్వాత మిగతా 106 చెరువులకు కృష్ణాజలాలను విడుదల చేయడంతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందింది.

# బదిలీలలో తికమక

- ముందు చూపులేని ప్రభుత్వం
- పట్టుసాధిస్తున్న క్రమంలో అధికారుల మార్పు




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పోలీసు ఉన్నతాధికారుల బదిలీలలో ప్రభుత్వం 'తిక్క శంకరయ్య'లా వ్యవహరిస్తున్నదని పోలీసు వర్గాలలో చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత పోలీసు ఉన్నతాధికారులను బదిలీలు చేశారు. అయితే, పార్లమెంట్ ఎన్నికలు మరికొన్ని రోజుల్లోనే ఉన్నా.. నియమ నిబంధనల గూర్చి కనీసం అవగాహన లేకుండా.. ఏ మాత్రం ముందుచూపు లేకుండా ఇష్టానుసారంగా బదిలీ చేశారు. తీరా పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుండటంతో అధికారులను మారుస్తూ వస్తున్నారు. ఆయా విభాగాలపై పట్టుసాధిస్తున్న క్రమంలో ఒక్కో అధికారిని తమ ఇష్టానుసారంగా మారుస్తుండటంతో డిపార్టుమెంట్‌లో ఏమి జరుగుతుందో పోలీసులకు అర్థంకాని పరిస్థితి నెలకొంది.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబును కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే నియమించింది. ఆయన కమిషనరేట్‌పై పట్టుసాధిస్తున్న క్రమంలోనే బదిలీ చేశారు. గతంలో ఇదే కమిషనరేట్‌లో జాయింట్ సీపీగా పనిచేయడం, తిరిగి అదే కమిషనరేట్‌కు కమిషనర్‌గా వెళ్లడంతో గత పార్లమెంట్ ఎన్నికలకు, ఈ పార్లమెంట్ ఎన్నికలకు మధ్య మూడేండ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసినట్లు తేలింది. ఈ సాంకేతిక కారణంతో ఆయనను బదిలీ చేసినట్లు సమాచారం.తాజాగా.. హైదరాబాద్ నగర అదనపు పోలీస్ కమిషనర్ ఏవీ. రంగనాథ్‌ను బదిలీ చేశారు. ఆయన స్థానికుడని, అందుకే హైదరాబాదేతర ప్రాంతానికి బదిలీ చేయాలనే నిబంధన మేరకు వరంగల్ ఐజీగా బదిలీ చేసినట్లు సమాచారం. అలాగే, ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్‌ను కూడా బదిలీ చేశారు. నగర పోలీస్ కమిషనరేట్‌కు గుండెకాయలాంటి క్రైమ్, ట్రాఫిక్ విభాగాధిపతులిద్దరినీ బదిలీ చేయడం గమనార్హం. ఈ ఇద్దరు అధికారులు తమ విభాగాలపై పట్టు సాధించారు. సీసీఎస్ ప్రక్షాళనతో పాటు సైబర్‌నేరాల కట్టడికి, దర్యాప్తులో తగిన ప్రణాళికలు రూపొందించి.. సిబ్బందికి రంగనాథ్ దిశా నిర్దేశం చేశారు. అలాగే, నగరంలో ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా పకడ్బందీగా సిబ్బందిని ట్రాక్‌లోకి తీసుకురావడంలో విశ్వప్రసాద్ ప్రయత్నిస్తూ.. ఫలితాలు రాబడుతున్నారు.సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న శరత్ చంద్ర పవార్‌ను నార్కోటిక్ బ్యూరోకు బదిలీ చేశారు. ఈ అధికారిని కూడా హైదరాబాద్ స్థానికతకు సంబంధించిన అంశంలోనే బదిలీ చేశారు. కీలకమైన సెంట్రల్ జోన్‌పై శరత్ చంద్ర పూర్తి పట్టు సాధించారు. ఇంతలోనే ఆయన బదిలీ కావడంతో సిబ్బంది షాక్‌కు గురయ్యారు.గతంలో పలువురు ఐపీఎస్, డీఎస్పీ, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను కూడా బదిలీ చేస్తూ, తిరిగి ఆ బదిలీలను రద్దు చేస్తూ.. మరో చోటకు బదిలీ చేస్తూ.. బదిలీల వ్యవహారాన్ని ఒక కిచిడిలా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# అధికారులను కస్టడీకి కోరుతూ.. పిటిషన్ దాఖలు చేసిన ఏసీబీ

- రూ. 2.10కోట్ల నిధులపై విచారణ

**తెలంగాణ వీణ/నాంపల్లి:** ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి, అవినీతికి పాల్పడిన నలుగురు అధికారులను విచారించేందుకు ఏసీబీ కస్టడీకి అప్పగించాలని కోరుతూ సోమవారం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. కామారెడ్డి పశువుల ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మపురి రవి, మేడ్చల్ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్యకేశవసాయి, రంగారెడ్డి జిల్లా గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ పసుల రఘుపతిరెడ్డి, నల్గొండ వయోజన విద్యాధికారి సంగు గణేశ్‌ను 5 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ కోర్టుకు పీపీ వాదనలు వినిపించారు. ప్రధాన నిందితులు సయ్యద్ మొహినుద్దీన్, సయ్యద్ ఇక్రమొద్దీన్‌ను అరెస్టు చేసేందుకు పూర్తి సమాచారాన్ని సేకరించాలని, ప్రైవేటు వ్యక్తులుగా, ఏజెంట్లుగా వీరిద్దరి పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వ నిధులు రూ.2.10 కోట్ల ధనం దుర్వినియోగం పట్ల విచారణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 7న ప్రధాన నిందితుడు సయ్యద్ మొహినుద్దీన్ ఇంట్లో సోదాలు నిర్వహించగా..గొర్రెల పంపిణీకి సంబంధించిన లబ్ధిదారుల జాబితా పత్రాలు, గొర్రెల క్రయ విక్రయానికి వినియోగించిన నిధులకు సంబంధించిన 90 పత్రాలు, గొర్రెల బీమా సర్టిఫికెట్లకు సంబంధించిన బుక్‌నం.1626, మేడ్చల్– మల్కాజిగిరి పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారికి 16 గొర్రెల యూనిట్లకు గానూ.. జిల్లా కలెక్టర్ 2023 ఆగస్టులో మంజూరు చేసిన 21 లక్షల వినియోగం, లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పత్రాల సాక్ష్యాధారాలు లభించాయని, వాటన్నింటినీ ఏసీబీ అధికారులు జప్తు చేసినట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. వీటన్నింటిపై అధికారుల వివరణ తీసుకోవాల్సి ఉన్నదన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
మంగళవారం 27 ఫిబ్రవరి 2024


## కబ్జాలను ఆపాలని ప్రజావాణిలో డీసీకి కార్పొరేటర్ వినతి ...



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలీ డివిజన్ పరిధిలోని ఆర్కే హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న కబ్జాలను ఆపాలని కోరుతూ సోమవారం స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కాలనీవాసులతో కలిసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. తవ్వి వదిలేసిన ఆండాళ్ నగర్ లోని రోడ్డుని ఆర్టీసీ కాలనీ రోడ్డు ని కూడా ప్రారంభించాలని కొరారు. కార్యక్రమంలో ఆర్కే హెచ్ కాలనీవాసులు , మహిళలు అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. సొసైటీలో జరుగుతున్న కబ్జాలను అరికట్టాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్ట మహోత్సవం





**తెలంగాణ వీణ/కీసర:** కీసర మండలంలోని శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో సోమవారం శ్రీ గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. స్వామి వారి ప్రతిష్ట మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ లు పాల్గొన్నారు.ఆలయ ఫౌండర్ ,చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ధర్మకర్త శ్రీహరి , వేదపండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనమనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఆశీర్వచనం అందజేశారు . అనంతరం నూతనంగా నిర్మించినటువంటి శ్రీ గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో వజ్రష్ యాదవ్ ,జెడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్ ,కీసర మండలం ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ, నాయకులు కోల క్రిష్ణ యాదవ్, మధు యాదవ్ , శివలింగాల శ్రీనివాస్ గౌడ్ ,రామిడి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ ,బక్కని నర్సింగ్ రావు , విజయ రెడ్డి, హరి బాబు గౌడ్,రవి , ఇ.సత్యనారాయణలతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ

- యూనివర్సిటీల అభివృద్ధిపై త్వరలో వీసీలతో సమావేశం
- రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్,సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి - ఓయూలో ప్రారంభమైన సోషియాలజీ జాతీయ సదస్సు






**తెలంగాణ వీణ/ఓయూ:** విద్యార్థి, నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో " తెలంగాణ పునర్నిర్మాణము : ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ " అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ఓయూ ఆర్ట్స్ కళాశాల లో సోమవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హౌసింగ్, రెవిన్యూ, సమాచార ప్రసారాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీల అభివృద్ధికై త్వరలోనే వీసీలతో ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 19 వేల ఉద్యోగాలను ఇప్పటికే భర్తీ చేశామని, అలాగే 11 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని కూడా వేస్తామన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య గురుకులాల పేరుతో విద్యాసంస్థలను ప్రారంభించిన గత ప్రభుత్వం భవనాలను నిర్మించకుండా మౌలిక వస్తువులను కల్పించకుండా, ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఆ గురుకుల విద్యాసంస్థలను నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. టీఎస్పీఎస్సీ ద్వారా ప్రశ్నాపత్రాలను లీకు చేయించి విద్యార్థులతో, వారి కుటుంబాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. గత ప్రభుత్వం విద్యా, వైద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని వివరించారు. యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా, నియామకాలు చేపట్టకుండా కెసిఆర్ ప్రభుత్వం నిర్వీర్యపరిచిందన్నారు . ఆరు లక్షల 87 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలపై గత ప్రభుత్వం మోయలేని భారం మోపిందన్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేశామని, సంపద సృష్టించామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం ఆ అప్పుల నిధులను తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే ఉపయోగించుకున్నారని చెప్పారు. అద్దాల మేడలు నిర్మించడం, వెలుగు జిలుగులను ప్రదర్శించడం అభివృద్ధి కాదన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ప్రగల్బాల్ పలికారని, అయితే రాష్ట్రంలో పేదరికం , నిరుద్యోగం ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఇక నీళ్ల విషయానికొస్తే తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసేలా కృష్ణానది జలాలను ఆంధ్రకు పోయేలా ఆంధ్ర తో స్వార్థపర ఒప్పందం, కేంద్రంతో సైలెంట్ గా ఉండడం కెసిఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. గోదావరి నదిపై రీ డిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి అక్రమంగా కెసిఆర్ కుటుంబం వేల కోట్లు రూపాయలు అర్జించింది అన్నారు. చిన్న ఇల్లు కట్టేటప్పుడు ఎంతో ఆలోచించి నిర్మిస్తామని, కానీ ఇంజనీర్ నని, తానే మేస్త్రిరినని చెప్పుకుంటూ అక్రమ సంపాదన కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించి లక్ష కోట్ల రూపాయలను వృధా చేశారు అన్నారు. దీంతో తెలంగాణ ప్రజలపై ఎంతో ఆర్థిక భారాన్ని కెసిఆర్ ప్రభుత్వం మోపిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సూచనలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రగతి భవన్ ను ప్రజాభవన్ గా మార్చి సామాన్యులు కూడా ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులను కలిసే విధంగా తాము పనిచేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఒక స్వేచ్ఛ, ఒక లౌకిక, ఒక ప్రజా ప్రభుత్వం అన్నారు. ధరణి పేరుతో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను కెసిఆర్ వర్గం ఆక్రమించుకున్నారని, ఆ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. ఒక్క రెవిన్యూ శాఖలోనే రెండు లక్షల 45 వేల ఫిర్యాదులతో దరఖాస్తులు అందాయన్నారు. వచ్చే మార్చి ఒకటో వారంలో ఈ ఫిర్యాదుల పరిష్కారం ఉంటుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఎన్ని లక్షల కోట్లు, ఎన్ని వేల ఎకరాలు కొల్లగొట్టారో త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో యూనివర్సిటీకి ఎన్నో మార్లు వచ్చిన కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఓయు కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఒక మంత్రి కూడా ఓయుకు ఎందుకు రాలేకపోయారని ప్రశ్నించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక మంత్రి ఓయు కు స్వేచ్ఛగా రాగలుగుతున్నారని వివరిస్తూ ఇది ప్రజా ప్రభుత్వం కనుకనే పదేళ్ల తర్వాత ఒక మంత్రి ఓయుకు రాగలిగారని వివరించారు. సదస్సుకు కీలక ఉపన్యాసకులుగా హాజరైన ప్రొఫెసర్ ఎం. కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు, విద్యార్థులు ఆకాంక్షలు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా గత ప్రభుత్వ కాలంలో అమలు కాలేదు అన్నారు. ప్రత్యేకించి విద్య , వైద్య రంగాలతో పాటు ఎంప్లాయ్మెంట్, చేతివృత్తులు హస్తకళల మొదలైన రంగాలు పూర్తిగా విస్మరించబడ్డాయన్నారు. అంతకుమించి ప్రజలు ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం కోరుకున్నారని ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ మార్పు జరిగిందన్నారు. తెలంగాణను కోరుకున్నది కేవలం భౌగోళిక తెలంగాణ కోసమే కాదని సామాజిక తెలంగాణ కావాలని ప్రజలు ఆశించారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఊహించని రీతిలో తెలంగాణలో విధ్వంసం జరిగిందన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఎజెండా ఎంతో కీలకమని ఇందులో 6 గ్యారంటీలే కాకుండా 7 గ్యారెంటీగా ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజా ప్రభుత్వ ఎన్నిక ప్రక్రియలో సామాజిక ఉద్యమాలు, గద్దర్ లాంటి ఉద్యమకారులు ఎంతో కీలకంగా పని చేశారన్నారు. సామాజిక ఉద్యమాలు, సామాజిక మార్పు, ప్రజాస్వామిక ప్రక్రియతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మూడు రోజుల జాతీయ సదస్సు తెలంగాణ ప్రగతికి దోహదపడుతుందని ఆయన చెప్పారు. ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి .రవీందర్ యాదవ్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన పునర్నిర్మానంపై సమీక్షించుకోవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఓయూ నిధుల కొరతతో ఒకవైపు నియామకాలు లేక మరొకవైపు అల్లాడుతుందని వివరించారు. 1265 పర్మినెంట్ ఫ్యాకల్టీ కి ప్రస్తుతం 365 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. ఖాళీల స్థానంలో కాంట్రాక్టు, పార్ట్ టైం అధ్యాపకులతో బోధన సాగిస్తున్నామని చెప్పారు. అందువల్ల ప్రభుత్వం నిధులు సరిపోను కేటాయించి నియామకాలు చేపట్టాలని విసి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పీహెచ్డీ విద్యార్థులు పరిశోధనలు చేసేందుకు గాను సీఎం ఫెలోషిప్ ను ప్రవేశపెట్టాలని మంత్రికి విసి విజ్ఞప్తి చేశారు . 21 పాయింట్ ఎజెండాతో ఓయూను ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. సదస్సుకు హాజరైన ప్రముఖ పాత్రికేయులు కే. రామచంద్ర మూర్తి మాట్లాడుతూ ఏ నినాదాలతోటైతే అధికారంలోకి వచ్చిన కెసిఆర్ తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో వాటిని మర్చిపోయారని తెలిపారు. విద్య వైద్యం ఉపాధి రంగాలను పూర్తిగా కెసిఆర్ విస్మరించారని విమర్శించారు. గురుకుల విద్య పేరుతో ఒక షో మాత్రమే చేశారని వాటి నాణ్యత విస్మరించారన్నారు. గత ఐదేళ్లుగా ఆంధ్రలో పరిపాలిస్తున్న జగన్ ప్రభుత్వం విద్య వైద్యం పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తుందని వివరించారు. సోషియాలజీ జాతీయ సదస్సు ఉద్దేశాలను లక్ష్యాలను గురించి సెమినార్ డైరెక్టర్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్ వివరించారు. సదస్సు లో ఓయూ సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె అర్జున్ రావు, సోషియాలజీ డిపార్ట్ మెంట్ బిఓఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, సెమినార్ కో డైరెక్టర్ డాక్టర్ రామ్ బీనవేని షెఫర్డ్, సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ జి నాగయ్య, ప్రొఫెసర్ గట్టు సత్య నారాయణ, ప్రొఫెసర్ చెన్న బసవయ్య , డాక్టర్ టి శ శ్రీధర్ లు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు వివిధ యూనివర్సిటీల నుంచి ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు హాజరై తమ పరిశోధనా పత్రాలు సమర్పించడం, చర్చల్లో పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం-స్పందనలో 218 అర్జీలు స్వీకరణ...

- సంతృప్తికరమైన రీతిలో అర్జీలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన ధరఖాస్తులకు నాణ్యతగా పరిష్కారం చూపించడంతోపాటు సకాలం లో అర్జీలను పరిష్కరించడం ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ పుష్పమణి, హౌసింగ్ పిడి కె. రవికుమార్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, సమగ్రశిక్షా అభియాన్ పివో బి. సోమశేఖర్, ఆర్డివో ఎన్ఎస్ కె. ఖాజావరి, లతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 218 అర్జీలు అందాయన్నారు. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా గడువులోపల పరిష్కరించాలని ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత పరిష్కార విధానంపై ప్రజలు సంతృప్తి చెందని కారణంగా ధరఖాస్తులు రీఓపెన్ అవతున్నాయన్నారు. స్పందన ధరఖాస్తులు రీ ఓపెన్ కాని రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులకు నాణ్యతగల పరిష్కార ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు వచ్చిన అర్జీలలో కొన్ని....కొయ్యలగూడెం మండలం పొంగులూరు కు నాగేశ్వరరావు తమయొక్క భూమిని రీ సర్వే చేయించి హద్దులు కేటాయించాలని అర్జీ అందజేశారు. చింతలపూడి మండలంకు చెందిన వెంకటేశ్వరరావు తమ భూమి ఆన్ లైన్ అవ్వడంలేదని అన్ లైన్లో వచ్చేలాగా చేయుమని కోరుతూ అర్జీ అందజేశారు. భోగాపురం కు చెందిన నవ్య జగనన్న కాలనీలో తమ ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తమ పేరు కనిపించడంలేదని కావున ఆన్ లైన్లో తమ పేరు వచ్చేలాగా చేయాలని అర్జీ అందజేశారు.బుట్టాయిగూడెం మండలం బండార్లగూడెం కు చెందిన రాంబాబు తమయొక్క భూమిని గంగరాజు అనేవ్యక్తి అక్రమంగా ఆక్రమించాడని కావున విచారణ, సర్వే చేపట్టి తమ భూమిని తమకు అప్పగించవలసిందిగా కోరుతూ అర్జీ అందజేశారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలి

- ప్రజల నుంచి వినతులు స్వీకరించాలి: జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్...

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలోని ఆయా శాఖలపరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు తమ తమ కార్యాలయాల్లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు సోమవారం సర్కులర్ ను జారీచేశారు. సంబంధిత ప్రజల నుంచి స్వీకరించిన వినతులకు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక రిజిష్టర్ ను నిర్వహించాలన్నారు. సంబంధిత వినతులపై తీసుకున్న చర్యల నివేదికను ప్రతి సోమవారం నిర్వహించే జగనన్న స్పందన కార్యక్రమంలో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ ఒక్కరూ ఈవిషయంలో ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం లేకుండా సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.




## అభయాంజనేయ స్వామి ఆలయంలో" కలాపకర్షణ" పూజాలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎం జి ఆర్ ఐ గేట్, ఉప్పల్ నందు స్వామివారి గర్భాలయము రాతిచే పునః నిర్మాణము నిమిత్తము సోమవారము ఉదయం 9 గంటలకు' కలాపకర్షణ' పూజా కార్యక్రమము జరుపనైనది. ఇట్టి కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీన్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు , నవీన్ , ఆలయ చైర్మన్ కట్ట నాగయ్య , ఈ.వో భాగ్యలక్ష్మి, ధర్మకర్తలు ఎం వేణుగోపాల్ రెడ్డి నాయబ్ వెంకటేశ్వరరావు, సంతోష్ కుమార్ నంద, చంచల శ్రీనివాస్, గరిక రాజేశ్వరి, జంపని బాలకృష్ణ, ఫౌండర్ ట్రస్టీలు వై .లక్ష్మీనారాయణ, కే . నరసింహులు, ఏ .వెంకటరెడ్డి, ఎం . అంజయ్య, అర్చకులు రవీంద్ర శర్మ ,సంతోష్ శర్మ, ఆలయ ఇంచార్జ్ పి.శ్రీకాంత్ భక్తులు పాల్గొన్నారు.పూజల అనంతరం గర్భాలయం పునః నిర్మాణము పూర్తి అగువరకు దర్శనములు నిలిపివేయబడును అని తెలుపుచున్నాము.

## అమృత్ భారత్ రైల్వే బ్రిడ్జి ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** చర్లపల్లి డివిజన్ అమృత్ భారత్ కార్యక్రమం లో భాగముగా 554 రైల్వే స్టేషన్ ల పునరాభివృధికి 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిల శంకుస్థాపన కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్రమోది చేపట్టారు, అందులొ భాగంగ ఈ రొజు పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచెర్ల వైపు వెళ్లే రహదారిపై రైల్వే బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చెతులమీదగా ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్,చర్లపల్లి డివిజన్ స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మల్లాపుర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్ ,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేకర్ ,చిలకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ,రామాంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న నాగేశ్వరావు ఆలాగే బిఆర్ఎస్ ముక్య నాయకులు ,నాయకురాలు ,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ను కలిసిన కార్పొరేటర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** రామంతపూర్ డివిజన్ , అభివృద్ధిలో భాగంగా లిచిన్న చెరువు పూడిక తీసి ఫెన్సింగ్ చేసి సుందరీ కరణ చేయాలని, పలు కాలనీలు భరత్ నగర్, శారద నగర్, నెహ్రూ నగర్, శాంతినగర్, మరియు రామంతపూర్ బగయత్ కాలనీల లో సీసీ రోడ్డు పనులు, స్టాం వాటర్ డ్రైన్ పనులు తొందరగా పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కలిసి వినతి పత్రం అందజేసిన రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.పలు కార్యక్రమాల పైన అధికారులందరూ సందర్శిస్తారని తెలిపారు.కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన పోలీసు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసిన రాచకొండ సిపి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సోమవారము రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయం (నేరేడ్ మెట్) నందు డాక్టర్ తరుణ్ జోషి, ఐపిఎస్., రాచకొండ పోలీసు కమిషనర్ అనారోగ్యంతో మరిణించిన వలిగొండ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నూకల నర్సిరెడ్డి భార్య పద్మకు భద్రత నుండి 7 లక్షల 88 వేయుల రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది. వీరికి పెన్షన్, మిగతా బెనిఫిట్స్ త్వరగా వచ్చే విదంగా చర్యలు తీసుకోవాలని రాచకొండ సిపి సంబంధిత అదికారులను ఆదేశించారు. సిబ్బంది యొక్క పెండింగ్ బిల్లుల గురించి చెప్పగా, సానుకూలంగా స్పందించారు. ఆర్థిక సంబంధిత అధికారులతో మాట్లాడి బిల్లులను పాస్ చేపిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జలమండలి ఇంజనీర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, వినోద్ భార్గవ



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** జలమండలి ఇంజనీర్స్ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఆదివారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎస్.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా వి. వినోద్ భార్గవ,కోశాధికారిగా పి. సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు. ఏన్నికల్లో పోటీచేసి గెలుపొందిన వారి వివరాలను సంఘం ప్రధాన కార్యదర్శి వినోద్ భార్గవ వెల్లడించారు. ఉపాధ్యక్షులుగా డి. శ్రీనివాస్ రెడ్డి, డి.మహేశ్వర రావు, జి.ఇంద్రశీల రాని, జాయింట్ సెక్రటరీ లుగా ఎస్.కల్యాణి, ఎండి ఆఫ్రీధ్, వి. చంద్ర ప్రకాష్ రెడ్డి, సిహెచ్. ప్రశాంతి, నిర్వహణ కార్యదర్శిగా డి. శరత్ కుమార్రెడ్డి, ఈసి కమిటీ సభ్యులుగా కె.నవీన్, గౌరీదేవి స్వామీ, కె. సూర్య ప్రకాష్ రావు, ఎన్.నరేశ్ లు ఎన్నికైనట్లు తెలిపారు.

## ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావుకు భారతరత్న" ప్రతి తెలుగు బిడ్డకు గర్వకారణం

**- బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి "రక్తదాన శిబిరం"**

**- పివి సేవలు భారత చరిత్రలో చిరస్మరణీయం**




**తెలంగాణ వీణ/ఉప్పల్:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షుడు వై శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నందకుమార్ జోషి ల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని "పీవీ నరసింహారావు"కు భారతరత్న వచ్చిన సందర్భంగా భారతరత్న పీవీ నరసింహారావుకు ఘన నివాళి అర్పిస్తూ పివి బ్లడ్ సెంటర్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం రక్తదాతలకు పివి బ్లడ్ సెంటర్ సహకారంతో సర్టిఫికెట్లను అందించారు ఈ కార్యక్రమంలో పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణి దేవి, పివి ప్రభాకర్ రావు,ఎన్.వి సుధా కిరణ్ మొదలైన పివి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షుడు వై శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నందకుమార్ జోషిలు మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు గర్వపడే విధంగా అనేక గొప్ప సంస్కరణలు తీసుకొచ్చి భారత చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్న బహుభాషా పండితుడు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలను గుర్తించి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతరత్న అవార్డు రావడం ప్రతి తెలుగోడికి గర్వకారణమని,ఈ సందర్భంగా అఖిల బ్రాహ్మణ వికాస సమితి బోడుప్పల్ ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు సేవలను స్మరించుకుని,వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని సుమారు 50 మంది రక్తదాతలు పాల్గొన్నారని అన్నారు.అనంతరం పీవీ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ ఎన్ వి సుధాకిరణ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంతోమంది ప్రమాదాలకు గురై రక్తం అందక చనిపోతున్నారని,మన రక్తదానం మరొకరికి ప్రాణదానం అనే నినాదంతో పీవీ మెమోరియల్ బ్లడ్ బ్యాంక్ సేవలు అందిస్తుందని,రక్తదానంపై ప్రజలలో అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలు రూపొందిస్తుందని అన్నారు.అదేవిధంగా అఖిల బ్రాహ్మణ వికాస సమితి ఆధ్వర్యంలో నిరుపేద బ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలలో బ్రాహ్మణులను చైతన్యం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల బ్రాహ్మణ వికాస సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతి కాలేజీ యాజమాన్యం హాల్ టికెట్స్ ఇవ్వాల్సిందే: జీవన్ ఏబీవీపీ



**తెలంగాణ వీణ/ఓయూ:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపించడంతో హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఫీజు ఒత్తిళ్లకు గురి చేస్తూ కార్పొరేట్ కళాశాలలు విద్యార్థులను తీవ్ర మానసిక వేధనకు గురి చేస్తున్నా, కనీస చర్యలు తీసుకోకుండా ఇంటర్ బోర్డు అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల నుండి ఫీజు బకాయిలు, హాజరు పేరుతో ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని బలవంతంగా బకాయిల పేరుతో డబ్బులు వసూలు చేసే అధికారం ఎవరికీ లేదు అని ఇంటర్మీడియట్ అధికారులు చెబుతున్నా కానీ అదే కాగితాలకే పరిమితం కాగా కార్పొరేట్ శక్తులు మాత్రం తమ ఆగడాలను కొనసాగిస్తూ పరీక్షల ముందు విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్న కార్పొరేట్ మాఫియా తమ వెనుక ప్రజాప్రతినిధులు ఉన్నారని పోలీసులను అడ్డం పెట్టుకొని దోపిడీ కొనసాగిస్తున్నారు.కళాశాల వాళ్ళు హాల్ టికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తే ఆన్ లైన్ లో కూడా హాల్ టికెట్స్ తీసుకోవచ్చని, వీటిపై ప్రిన్సిపాల్ సంతకం కూడా ఉండాల్సిన అవసరం లేదు అని ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులకు గొప్ప అవకాశం ఇచ్చిన అని గొప్పలు చెప్పుకోవడానికి తప్ప ఎంతమంది విద్యార్థులు ఆన్లైన్లో తీసుకొని ఎగ్జామ్స్ రాస్తున్నారో చెప్పడం లేదు ఇంటర్మీడియట్ బోర్డుకి,డిఐఈఓ లకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన కార్పొరేట్ విద్యా సంస్థలకు ఇంటర్మీడియట్ బోర్డు దాసోహం లాగా పని చేస్తుందని ఏబీవీపీ విద్యార్థి లోకం భావిస్తుంది. ప్రభుత్వం ఈ కార్పొరేటు దోపిడిని ఆపకపోతే త్రీవస్థాయిలో కార్పొరేట్ మాఫియా పై మరియు ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని జీవన్ ఏబీవీపీ హెచ్చరిస్తున్నారు.

## డివిజన్ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తా: సబిహా గౌసుద్దీన్



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దర్ నగర్ డి బ్లాక్ లో, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ ,రూపాయలు 53 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో, అల్లాపూర్ డివిజన్ లోని అన్ని బస్తీలలో అధునాతన మౌలిక వసతులతో కూడుకున్న అభివృద్ధి చేసుకోగలుగుతున్నాం అని, అల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కొరకై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి పనిని వ్యక్తిగతంగా తీసుకుని అహర్నిశలు శ్రమిస్తానని అలాగే పనుల్లో నాణ్యత పరిమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని కాంట్రాక్టర్ కు సూచించిన కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షఫీ, బాబా, జమీల్, మొయిజ్, తదితరులు పాల్గొన్నారు.


## హాల్ టికెట్ పేరుతో ఏ ఒక్క విద్యార్థి నష్టపోకూడదు

**- బిజెవైఎమ్ నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్**



**తెలంగాణ వీణ/కూకట్‌పల్లి:** బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ఇంటర్ పరీక్షల నిర్వహణ సందర్భంగా మాట్లాడుతు, ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలలు, ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు, విద్యార్థులకు ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి హాల్ టికెట్ పేరు మీద పరీక్షలు రాయకుండా నష్టపోకూడదని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకపోతే కళాశాలల ముట్టడికి వెనకాడబోమని విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, కార్పొరేట్, ప్రైవేట్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థులు పరీక్షలను ఆరోగ్యవంతమైన వాతావరణంలో మానసిక ఒత్తిడి లేకుండా వ్రాసే విధంగా కళాశాల యజమాన్యాలు, తల్లిదండ్రులు ప్రయత్నించాలని అన్నారు.

## మల్లికార్జున స్వామి జాతరలో పిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్/షాపూర్ నగర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 126 సురారం డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో గల మెట్టుకానీ గూడ శ్రీ మల్లికార్జున స్వామి జాతరలో శ్రీశైలం యాదవ్,జగన్ ఆహ్వానం మేరకు స్వామిని దర్శించుకొని అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రార్ధించడం జరిగినది. కాంగ్రెస్ నాయకులు మండవ శివ , మహేష్, ప్రసాద్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ ,ఆలయ కమిటీ పెద్దలు, కాలనీ నాయకులు పాల్గొనడం జరిగినది.

## గణేష్ మండపం భూమిపూజలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** కాప్రా డివిజన్ లో శ్రీయుగ ఎన్ క్లేవ్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన గణేష్ మండప భూమిపూజ కార్యక్రమానికి ముక్య అతిథిగా గౌరవ ఎమ్మేల్యే బండారి లక్ష్మ రెడ్డి పాల్గోన్నారు.శ్రీయుగ ఎన్ క్లేవ్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ , ప్రెసిడెంట్ నామ బుజ్జిబాబు జిఎం రెడ్డి ,కే రఘునాధ్ రెడ్డి కెవిఎస్ ఎస్ ప్రసాద్ ,జి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గోన్నారు.


## నూతన రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ ఎన్ ఐ ఎన్ కాలనీ పరిధిలో సుమారు 16 లక్షల వ్యయంతో దేవాలయం రోడ్డు నుంచి మార్కెట్ రోడ్డు వరకు నూతన డాంబర్ రోడ్డు కు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి మాధవ రెడ్డి రవీందర్ రెడ్డి ఆటో సత్యం గణేష్ బ్యాంక్ మల్లయ్య, గోపిరెడ్డి,రాధిక కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్టాపనలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఐజి కాలనీలో శ్రీవిశాలాక్షి సహితా శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన శివలింగ, నంది విగ్రహా ప్రతిష్టపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాల్గొన్నారు. మానసిక ప్రశాంతతకు ఆధ్మాత్మిక చింతన ఎంతగానో దొహదపడుతోందన్నారు. డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, ఐజి కాలనీ ప్రెసిడెంట్ ముత్యాలు, నాయకులు బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ , గోపాల్ యాదవ్, నజీర్, అలిభాయి , సతమ్మ, వెంకట్ రెడ్డి, శ్యామ్, సాగర్‌లు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**తెలంగాణ వీణ/మంచిర్యాల జిల్లా:** బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో బెల్లంపల్లి,కాసిపేట మండల్,మరియు న్నెనల్ మండల్ కు సంబంధించిన 233 కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన లిబెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ కార్యక్రమంలో ఆయా మండలల అధ్యక్షులు , బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు అధికారులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్



**తెలంగాణ వీణ/మంచిర్యాల జిల్లా:** బెల్లంపల్లి మండల్ కన్నాల గ్రామపంచాయతీ అభివృద్ధి నిమిత్తం ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో విడుదలైనటువంటి (ఐదు లక్షల రూపాయలతో) సిసి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేసిన లిబెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారి స్వామి మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టరుకు వినతి

**తెలంగాణ వీణ/కీసర:** కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సోమవారం ప్రజావాణిలో నాగారం మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 291, 354, 370లలో గల కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కాపాడాలని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ కొమిరెల్లి అనితా సుధాకర్ రెడ్డి, పంగహరిబాబు, రేణుకాజగన్మోహన్ రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, అన్నంరాజు సురేష్ లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సోమవారం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అన్యాక్రంతమవుతున్నా ప్రభుత్వ స్థలాలను భూకబ్జాదారులు రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి స్వాహా చేస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ప్లాట్లు గా చేసి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అన్యాక్రంత మవుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరారు.

## అమ్మాయి ముసుగులో.. అబ్బాయిలకు వల

**- సోషల్ మీడియా ద్వారా లక్షలు కొల్లగొడుతున్న మోసగాడి అరెస్ట్**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నకిలీ ఐడీలతో ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి.. అమాయక ప్రజలను మోసగిస్తూ లక్షలు దోచుకుంటున్న ఒక ఘరానా మోసగాడిని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నంకు చెందిన తమ్మారెడ్డి శశాంక్‌రెడ్డి (24) ఉపాధి కోసం నగరానికి వలసొచ్చి జూనియర్ ఆర్టిస్టుగా పనిచేస్తున్నాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ ఐడీలతో సోషల్ మీడియా ఖాతాలను తెరిచాడు. అమాయక యువతీ యువకులకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతాడు. అమ్మాయిలకు అబ్బాయిగా లేదా.. అమ్మాయిగాను, యువకులకు అమ్మాయిగా ఉన్న ఐడీలతో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతాడు. అనంతరం వారిని మాయమాటలతో నమ్మించి.. అందినంత దండుకుంటాడు. ఈ క్రమంలోనే నగరానికి చెందిన రవికుమార్‌కు 'మేఘన రఘుపట్రుని' అనే యువతి పేరుతో సోషల్ మీడియా ద్వారా ఫ్రెండ్ రిక్వెస్టు పెట్టాడు. దీనిని అంగీకరించిన రవికుమార్ తరచూ చాట్‌చేస్తూ అతడి మాయమాటలకు ఆకర్శితుడయ్యాడు. అంతేకాకుండా.. వివాహం చేసుకుంటానంటూ మేఘన పేరుతో చాట్ చేసిన నిందితుడు.. రవికుమార్‌ను నమ్మించాడు. ఈ క్రమంలో వివిధ కారణాలు చూపుతూ రవికుమార్ వద్ద నుంచి పేటీఎం, ఫోన్‌పే ద్వారా రూ. 1.05లక్షలు దండుకున్నాడు.

## భారత రైల్వే చరిత్రలో సరికొత్త అధ్యాయం

**- ఒకేసారి 554 స్టేషన్ల ఆధునీకరణకు ప్రధాని శంకుస్థాపన - మేడ్చల్ రైల్వేస్టేషన్ పునరుద్ధరణ పనులను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.అమృత్ భారత్ పథకంలో భాగంగా తెలంగాణలో పలు రైల్వే స్టేషన్ల పునరుద్దారణ పనులు చేపట్టిన సందర్భంగా మేడ్చల్ జిల్లా మేడ్చల్ పట్టణ రైల్వే స్టేషన్ ను పునరుద్ధారణ పనులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించినందుకు భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ రైల్వే ముఖ చిత్రం మార్చేలా కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ల పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారని దేశవ్యాప్తంగా 554 రైల్వే స్టేషన్ల,1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు/వండర్ పాసులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని.కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కోసం ఏకంగా రూ. 41 వేల కోట్లు ఖర్చు చేయనుంది. తెలంగాణ రాష్ట్రంలో 48 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు/అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టబోతుందని.మేడ్చల్ రైల్వే స్టేషన్ నిర్ధారణ పనుల కోసం 8 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులను కేటాయించిందని భారతదేశ రైల్వే చరిత్రలో సరికొత్త అధ్యయనమని మీడియా ద్వారా తెలియజేశారు.

## ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగ సంఘం అధ్వర్యంలో 3194 రాష్ట్ర మహ సభలు విజయవంతం చేయండి



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ జిల్లా లోని సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ప్రజాఆరోగ్య ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం అందించాలని ఎన్ హెచ్ఎం ఆయుష్ ఏఎన్ యం ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు104 వాహన సేవలను పునరుద్ధరించాలని జీ వో 142 రద్దు చేయాలని కోరారు పెండింగ్ డిఏ విడుదల చేయాలని పిఆర్సీ ప్రకటించాలన్నారు ఖాళీగా ఉన్న పారామెడికల్ పోస్టులను భర్తీ చేయాలని స్థానికత ఆధారంగా జీ వో 317 పై సమీక్ష చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి జనరల్ ప్రజారోగ్య మరియు వైద్య ఉద్యోగుల సంఘం 3194 రాష్ట్ర మహాసభలు ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట నందు ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతున్నది స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ కొప్పు ప్రసాద్ ఎంజీఎం బ్రాంచ్ అధ్యక్షురాలు గద్దెల ప్రేమలత పిలుపుమేరకు సోమవారం వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిపాక కార్తీక్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి ఎంజిఎం బ్రాంచ్ నుండి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ప్రితీసంజనీ రాజ్యలక్ష్మి, శైలజా అనీష్ బిల్లా నవీన్ సిద్దయ్య చారి రథమ్ సింగ్ సునీల్ యాకూబ్ బి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో...

**- మాజీమంత్రి నీకు మరి ఇంత ఓర్వలేనితనమా:**

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యండి ఫరాజ్**



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కావడం లేదు ప్రతిపక్ష నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు ఇకనైనా మీ మత్తువదలండి మీఅధికారం పోయిందని ప్రజాప్రభుత్వం వచ్చిందని గుర్తించండి.రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా ముందే ప్రకటిస్తే వందసీట్లు మాకే వచ్చేవి ల్యాండ్ సాండ్ లిక్కర్ మాఫీయా కేటుగాల్లు మీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతారా నమ్మి పదేళ్ళు అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మీరు చేసిన ద్రోహం గడప గడపకు తెలిసిపోయింది ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని చెంపలు వేసుకొని,యాదగిరి నర్సింహస్వామివారి కురవి వీరభద్రస్వామివారి పాదాలమీదపడి క్షమాపణలు చెప్పండి అని ఎద్దేవా చేశారు ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నూరైనా నూరు వారైనా ప్రతి పథకాలు ప్రజలకు అందేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతుందని ఉచిత బస్సు మహిళలు ఎంతో సంతోషంగా ప్రయాణిస్తున్నారని అడిగి తెలుసుకోండి అప్పుడు తెలంగాణ ప్రజలు మీకల్వకుంట్ల కుటుంబాన్ని క్షమించే అవకాశం ఉంది మత్తులో మతితప్పి మాట్లాడితే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరింత గట్టిగా మీకు బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

## 28న రాజమహేంద్రవరం, మార్గని ఎస్టేట్‌లో 5 జిల్లాల రీజనల్ జాబ్ మేళా

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్**

**తెలంగాణ వీణ/ఏలూరు:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ బుధవారం రాజమహేంద్రవరం, మార్గని ఎస్టేట్ లో 5 జిల్లాల రీజనల్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ తెలిపారు.ఏలూరు,పశ్చిమ,తూర్పు గోదావరి, డా.బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ ఐదు జిల్లాలు కలిపి రాజమహేంద్రవరం లో రీజనల్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ రీజనల్ జాబ్ మేళా నందు సుమారు 100కు పైగా కంపెనీల ప్రతి నిధులు పాల్గొంటారని, అలాగే సుమారు 5000 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగు తుందన్నారు. ఈ రీజనల్ జాబ్ మేళా కు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ , ఇంజినీ రింగ్, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 సం.. వయసు గల వారు అర్హులన్నారు. ఇతర వివరాలకు 9666322032, 9652503799 ను (9988853335 - టోల్ ఫ్రీ)ను లేదా https://tinyurl.com//ZONE11-regionaljobmela వెబ్‌సైట్ నందు రిజిస్టర్ కావాలని. ఈ జాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా, సర్టిఫికెట్స్ నకిలీతో హాజరు కావాలని తెలియజేసారు.

## నేడు చేవెళ్లలో జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలనీ అర్షం అశోక్ పిలుపు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** నేడు 27న చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధ్వర్యంలో ఆరుగ్యారెంటి లు అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారీ ఎత్తున బహిరంగ సభలో ప్రియాంక గాంధీ పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది ప్రియాంక గాంధీ సమక్షంలో తెలంగాణ ప్రభుత్వం రెండు పథకాలను ప్రారంభించాలని నిర్ణయించింది ప్రభుత్వం వర్చువల్ విధానంలో ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ నగరీగారి ప్రీతమ్ ఆదేశానుసారం ప్రకారం వరంగల్ దర్గా కాజీపేట ఇందిరమ్మ కాలనీ లో కార్యకర్తల సమావేశంలో టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ చేతుల మీదుగా చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు రూ 500లకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆరోగ్య శ్రీ రూ 10 లక్షల వైద్య సేవలు వంటి పథకాలు పేదల జీవితాల్లో ఆర్థికంగా ఉరటనిస్తాయని తెలిపారు ఈ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రియాంక గాంధీ సీఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల జిల్లాలకు వస్తున్నందున ఈ సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ అధ్యక్షుడు కోంఢ్ర శంకర్ 48వ డివిజన్నాయకులు శ్రీమంతుల రాజు 49వ డివిజన్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరిన ముస్లిమ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు




**తెలంగాణ వీణ/హైదరాబాద్:**ఐఎన్ టీయుసికి అనుబంధంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్ 14015) లో పలువురు ముస్లిమ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవ)కు చెందిన పలువురు నేతలు చేరారు. తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు చేవ్వ సతీష్ కుమార్ సమక్షంలో పలువురు మేవ నేతలు చేరారు. మలక్ పేట్ శాసన సభ్యులు, మేవా గౌరవ అధ్యక్షుడు అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలల నేతృత్వంలో పలువురు ముస్లిమ్ జలమండలి ఉద్యోగుల,అధికారులు తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ లో చేరారు.మెవా నాయకుడు, ప్రధానకార్యదర్శి అక్తర్ అలి ఆధ్వర్యంలో వంద మంది జలమండలి ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ అలి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి పి. రాఘవేందర్ రాజ్ తో పాటు బి.దేవేందర్, రాజా రాంచందర్, చంద్రశేఖర్, ఆనంద్ రెడ్డి, అశోక్, తిరుపతి, శంకర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూటీవోతో భారతదేశ ఒప్పందం రద్దు చేసుకోవాలి: రైతు సంఘాల డిమాండ్




**తెలంగాణ వీణ/చింతలపూడి:** డబ్ల్యూటీవోతో భారత దేశ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్ చింతలపూడి సిపిఐ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పి సుందర్రావు మాట్లాడుతూ డబ్ల్యు టిఓ తో ఒప్పందం చేసుకోవడం వలన రైతాంగం నష్టపోతుందని ఇప్పటికే భారత దేశ రైతాంగం సంక్షోభంలో లో ఉందని రైతాంగ ఆత్మహత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయిల్ ధర తగ్గిందని దీనికి కారణం దిగుమతి సుంకో తగ్గించడం వలన అన్ని ఆహార పదార్థాలపై దిగుమతి సుంకం ఎత్తివేయడం వలన ధరలు పడిపోయాయని ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయని ఈ ఒప్పందం ద్వారా పిడిఎస్ పథకాన్ని రద్దు చేస్తున్నారని దీనివలన ఆహార భద్రత చట్టానికి నష్టం వాటిల్లుతుందని వీటి వలన వ్యవసాయరంగం పారిశ్రామిక రంగం దెబ్బతింటుందని తక్షణం డబ్ల్యుటివో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు ఈ ర్యాలీకి ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ అధ్యక్షత వహించగా సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సిపిఎం మండల కార్యదర్శి ఆర్ వి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏఐటియుసి జిల్లా కోకన్వీనర్ తో ర్లపాటి బాబు ఏపీ రైతు సంఘం నాయకులు జంగా రామచంద్ర రెడ్డి ఎస్కే కాలేశా, ఎస్ కే జానీ తక్కిలపాటి ప్రసాద్, బాణావతి మధు, నల్లి రామచంద్రరావు మా ఊరి సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు డి సత్యనారాయణ వాసు తదితరులు పాల్గొన్నారు.



# రాంచీ టెస్టు భారత్‌దే



రాంచీ: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగు టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లాండ్‌పై టీమిండియా గెలుపొందింది. నాలుగు టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 61 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసి గెలిచింది. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, శుబ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీలతో చెలరేగగా ధ్రువ్ జురెల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ(55), శుబ్‌మన్ గిల్(52 నాటౌట్), ధ్రువ్ జురెల్(39నాటౌట్), యశస్వి జైస్వాల్(37), రవీంద్ర జడేజా(04) రజత్ పాటీదర్(0), సర్ఫ రాజ్ ఖాన్(0) పరుగులతో చేసి ఔటయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ మూడు వికెట్లు తీయగా జోయ్ రూట్, టామ్ హార్ట్లీ చెరో ఒక వికెట్ తీశారు. ధ్రువ్ జురెల్ రెండో ఇన్నిం గ్స్‌లలో 90, 39 పరుగులు చేయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ సిరీస్‌లో భారత్ 3-1 తేడాతో ముందంజలో ఉంది. ఇంగ్లాండ్ ఫస్ట్ ఇన్నింగ్స్: 353,టీమిండియా ఫస్ట్ ఇన్నింగ్స్: 307,ఇంగ్లాండ్ సెకండ్ ఇన్నింగ్స్: 145, టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్: 192

## సచిన్, ధోనీ, కోహ్లీ ధావన్.. అందరూ డూప్లికేట్లే!



టాప్ క్రికెట్ స్టార్లు సచిన్ టెండూల్కర్, ధోనీ, కోహ్లీ, శిఖర్ ధావన్.. అంతా ఒకచోట చేరితే ఎలా ఉంటుంది? అభిమానులకు కన్నుల పండగ కదా! ఇటీవల వీరంతా నిజంగానే ఒక చోట కలుసుకున్నారు. గతంలో తాము గెలుచుకున్న ఓ ట్రోఫీని ముద్దాడుతూ కనిపించారు. అయితే వీరంతా నిజం క్రికెటర్లు కాదు నకిలీలు! చూడటానికి అచ్చం అసలు క్రికెట్ స్టార్లలా ఉన్న వీరంతా ట్రోఫీని ఒకరి చేతుల్లోంచి మరొకరు అందుకుంటూ, తమ అభిమాన స్టార్లను అనుకరిస్తూ హల్ చల్ చేశారు. ఆ వీడియోను మీరూ ఒకసారి చూడండి!

## రెండో మ్యాచ్‌లో అయినా బోణీ కొడతరా..? యూపీతో పోరులో టాస్ గెలిచిన ఢిల్లీ



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో తొలి మ్యాచ్‌ను పరాజయంతో ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్‌లు ఈ సీజన్‌లో తొలి విజయం నమోదుచేయడం కోసం బరిలోకి దిగాయి. గత సీజన్ రన్నరప్‌గా బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్.. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడగా, మరోవైపు యూపీ వారియర్స్ సైతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో ఆఖర్లో తడబడి సీజన్‌ను ఓటమితో ఆరంభించింది. ఈ రెండు జట్లూ నేడు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. యూపీ వారియర్స్ ఫస్ట్ బ్యాటింగ్ చేయనుంది. యూపీ సారథి అలిస్సా హీలి, ఢిల్లీ సారథి మెగ్ లానింగ్ ఇద్దరూ ఆస్ట్రేలియాకే చెందినవారు కావడం గమనార్హం.

## టీమిండియా విజయంలో కీలక పాత్ర.. ధ్రువ్ జురెల్ పై ప్రశంసల వర్షం




టీమిండియా వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ పై క్రికెట్ ప్రముఖులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాలుగో టెస్టులో టీమిండియాకు విజయం వరించిందంటే.. అది కేవలం ధ్రువ్ వల్లే జరిగిందంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన నాలుగో టెస్టులో.. తొలి ఇన్నింగ్స్ 177 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి తీవ్ర కష్టాల్లో పడిన భారత్ ను తన అద్భుత ఆటతో ఆదుకున్నాడు ధ్రువ్.క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన అతను.. ఇంగ్లాండ్ బౌలర్లు ధీటుగా ఎదుర్కొంటూ 90 పరుగులు చేశాడు. దీంతో భారత్ పటిష్ట స్థితిలో నిలించింది. అనంతరం ఇంగ్లాండ్ నిర్ధేశించిన 192 పరుగుల లక్ష్య చేధనలోనూ ధ్రువ్ కీలకమైన 39 పరుగులతో అజేయంగా నిలిచి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో ధ్రువ్ జురేల్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు.అరంగేట్రం మ్యాచ్ లోనే ఎంతో అనుభవమున్న ఆటగాడిగా జట్టును ఆదుకున్న ధ్రువ్ మాజీ క్రికెటర్లలతోపాటు నెటిజన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పంజాబ్ హోంగ్రౌండ్ మారింది.. ఈ సీజన్‌లో మ్యాచ్‌లన్నీ అక్కడే..

ఐపీఎల్‌లో ఇంతవరకూ ట్రోఫీ నెగ్గని జట్లలో ఒకటిగా ఉన్న పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో తమ హోంగ్రౌండ్‌ను మార్చుకుంది. 2008 నుంచి పంజాబ్ కింగ్స్ జట్టుకు మొహాలీలోని పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ) స్టేడియమే సొంత గ్రౌండ్‌గా ఉంది. కానీ వచ్చే నెల 22 నుంచి మొదలుకాబోయే ఐపీఎల్ - 2024లో మాత్రం పంజాబ్.. తమ హోమ్ మ్యాచ్‌లను ముల్లాన్‌పూర్‌లో నిర్మించిన మహారాజా యదవీంద్ర సింగ్ స్టేడియంలో ఆడనుంది. ఈ మేరకు పంజాబ్ కింగ్స్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది.మొహాలీలోని పీసీఏ స్టేడియానికి 13 కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ వేదికలో ఇంతవరకూ అంతర్జాతీయ మ్యాచ్‌లు జరుగలేదు. కానీ దేశవాళీలో మాత్రం సయ్యిద్ ముస్తాక్ అలీ ట్రోఫీ తో పాటు గత రెండు సీజన్లుగా రంజీ మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. 33 వేల మంది సీటింగ్ కెపాజిటీ కలిగిన ఈ స్టేడియాన్ని ఇటీవలే పునర్నిర్మించారు. అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పించి వాన నీటిని అరగంటలోనే క్లీన్ చేసే అండర్ గ్రౌండ్ వాటర్ సిస్టమ్‌ను ఏర్పాటుచేశారు. ఐపీఎల్-17లో భాగంగా పంజాబ్.. మార్చి 23న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆడబోయే తొలి హోంమ్యాచ్‌ను ఈ స్టేడియంలోనే ఆడనుంది.




## నా సహోదరుడా... నీ కలలు నిజమయ్యే తరుణం ఇది: రింకూ



రాంఛీ: భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ధ్రువ్ జురెల్ చేసిన 90 పరుగులపై క్రికెటర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న భారత జట్టును 307 పరుగులకు చేర్చిన ఘనత జురెల్‌కు దక్కుతుంది. టెయిలెండర్ల సహాయంతో 149 బంతులు ఆడి 90 పరుగుల చేసి భారత జట్టు మెరుగైన స్థానంలో ఉంచడంతో కీలక పాత్ర పోషించాడు. ఎనిమిదో వికెట్‌పై కుల్దీప్ యాదవ్‌తో కలిసి అతడు 76 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. రాంచీ టెస్టు మ్యాచ్‌లో చేసిన హాఫ్ సెంచరీని ఆయన తన తండ్రికి అంకితమిచ్చాడు. కీపర్ జురెల్‌ను టిమిండియా బెస్ట్ ఫినిషర్ రింకూ సింగ్ ప్రశంసించారు. తన సహోదరుడి కలలు నిజమయ్యే తరుణం ఆసన్నమైందని రింకూ కొనియాడారు. తన సహచర ఆటగాడిపై ప్రేమను తెలియజేశాడు. దేశవాలీ క్రికెట్‌లో ఉత్తర ప్రదేశ్‌కు జట్టుకు రింకూ సింగ్, ధ్రువ జురెల్ ఆడుతుండడం ఇద్దరు మంచి స్నేహం ఉంది. భారత జట్టుకు మరో ధోనీ దొరికాడని టీమిండియా మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ జురెల్‌పై ప్రశంసల జల్లు కురిపించిన విషయం తెలిసిందే. వసీం జాఫర్, వీరేంద్ర సెహ్వాడ్ వంటి మాజీ బ్యాట్స్‌మెన్లు ధ్రువ్ బ్యాటింగ్ శైలిని కొనియాడారు.


## యూపీని కట్టడిచేసిన కాప్, రాధా.. ఢిల్లీకి ఈజీ టార్గెట్




మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో యూపీ వారియర్స్ బ్యాటింగ్ వైఫల్యం కొనసాగుతోంది. తొలి మ్యాచ్‌లో టాపార్డర్ విఫలమవడంతో కీలక దశలో వికెట్లు కోల్పోయి మ్యాచ్‌ను చేజేతులా పోగొట్టుకున్న ఆ జట్టు తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తోనూ అదే బాటలో నడిచింది. బెంగళూరులో ఢిల్లీతో జరుగుతున్న మ్యాచ్‌లో యూపీ.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 119 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ జట్టులో శ్వేతా సెహ్రావత్ (42 బంతుల్లో 45, 5 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ఢిల్లీ బౌలర్లలో మరజన్నె కాప్ (3/5) పేస్‌తో నిప్పులు చెరగగా.. స్పిన్నర్ రాధా యాదవ్ సైతం మూడు (4/20) తో యూపీ వారియర్స్‌ను కట్టడి చేసింది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన యూపీ మూడో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయింది.

## 17 బంతుల్లోనే అర్థ సెంచరీ.. బాబర్ ఆజమ్ మరో ఘనత

పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో బాబర్ ఆజమ్ జోరు కొనసాగుతోంది. పెషావర్ జల్మీ సారథిగా ఉన్న అతడు.. ఇస్లామాబాద్ యూనైటెడ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 59 బంతుల్లోనే శతకం బాదాడు. 42 బంతులలోనే 52 పరుగులు చేసిన బాబర్.. తర్వాత 17 బంతుల్లోనే 50 పరుగులు చేసి మిగిలిన ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఈ ఫిఫ్టీలో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. టీ20లలో బాబర్‌కు ఇది 11వ సెంచరీ. ఈ మ్యాచ్‌లో బాబర్.. 63 బంతుల్లో 14 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 111 పరుగులు చేశాడు.పెషావర్ జల్మీ - ఇస్లామాబాద్ మధ్య లాహోర్‌లోని గడాఫీ స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. సయీమ్ అయూబ్ (21 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) ఎప్పటిలాగే దంచికొట్టాడు. బాబర్ మొదట్లో నెమ్మదిగా ఆడాడు. తొలి వికెట్‌కు ఈ ఇద్దరూ 7.3 ఓవర్లలోనే 77 పరుగులు జోడించారు. అయూబ్ నిష్క్రమించిన తర్వాత బాదే బాధ్యతలను బాబర్ తీసుకున్నాడు. అర్థ సెంచరీ తర్వాత అతడు ఆకాశమే హద్దుగా చెలరేగాడు. బాబర్ బాదడంతో పెషావర్.. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది.



# అందాలు అదరహో..



టాలీవుడ్ క్యూట్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ అద్భుతమైన డ్రెస్ వేసుకుని అందాలు ఆరబోసింది. ముఖ్యంగా ముత్యాలు పొదిగిన డ్రెస్‌లో ముద్దుగా రెడీ అయి డైమండ్ లా మెరిసిపోయింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రగ్యా జైస్వాల్ 2014లో టిట్టూ ఎంబీఏ చిత్రం ద్వారా హిందీ చిత్ర సీమలో అడుగు పెట్టింది. అదే ఏడాది డేగ సినిమాతో తెలుగు సినీ రంగంలోనూ కనిపించి మెప్పించింది. ఆ తర్వాత మిర్చిలాంటి కుర్రాడు, కంచె సనిమాల్లో నటించి మంచి క్రెడిట్‌ను సంపాదించుకుంది.ఆ తర్వాత ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, నక్షత్రం, జయ జానకీ నాయకా, ఆచారి అమెరికా యాత్ర, సైరా, అఖండ సినిమాల్లోనూ నటించి ప్రేక్షకులను అలరించింది. ఓవైపు సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన హాట్ హాట్ ఫొటోలను షేర్ చేస్తూ కుర్రకారుకు హీటెక్కిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేధికగా అద్భుతమైన ఫొటోలు షేర్ చేసింది. ముఖ్యంగా ముత్యాలు పొదిగిన డ్రెస్ లో ముద్దబంతిలా మెరిసిపోతుంది.

## మారిషస్ అడవుల్లో ఎంజాయ్ చేస్తున్న అనుపమ పరమేశ్వరన్..




టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని మలయాళ కుట్టి అనుపమ పరమేశ్వరన్. తన కర్లీ హెయిర్‌తో, చబ్బీ లుక్స్‌తో టాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులు, ఫాలోవర్లను సంపాదించుకుంది. కార్తికేయ 2తో బ్లాక్ బస్టర్ హిట్టు ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ఇటీవలే ఈగల్ సినిమాలో నటించి మెప్పించింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ సినిమాలు చేస్తుంది. ఇక త్వరలో టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలావుంటే తాజాగా ఈ భామ.. షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి వెకేషన్‌కు చెక్కేసింది.తాజాగా మారిషస్ టూర్‌కు వెళ్లిన వీడియోను అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. మారిషస్ అడవుల్లో రోప్ డ్రైవింగ్, సైకిల్ తొక్కడం, కార్ రేస్, బోటింగ్, బీచ్‌లు సెలయేళ్ల వద్ద ఫుల్ గా ఎంజాయ్ చేస్తూ సాహసాలు చేసింది. అంతేకాకుండా అడవిలో ఉన్న జంతువులను పలకరిస్తూ.. ప్రకృతిని ఆస్వాదించింది. తాజాగా ఈ అడ్వెంచర్‌నంతా వీడియో రూపంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. కాగా ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## గజల్ గాయకుడు పంకజ్ ఉధాస్ కన్నుమూత



ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉధాస్ కన్నుమూశారు. కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్న ఆయన సోమవారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన వయసు 72 ఏళ్లు.పంకజ్ ఉధాస్ 1951 లో సౌరాష్ట్రలోని జట్పూర్ లో జన్మించారు. ముంబయిలో ఆయన విద్యాభ్యాసం సాగింది. తండ్రినుంచి దిల్రుబా అనే వాద్య పరికరం వాయించడం నేర్చుకునే క్రమంలో పంకజ్ కు సంగీతంపై ఆసక్తి కలిగింది. రాజ్ కోట్ లోని సంగీత్ అకాడమీలో చేరి, తబలా వాద్యం నేర్చుకున్నారు. ఆ తర్వాత గులాం ఖాదిర్ ఖాన్ సాహెబ్ వద్ద హిందుస్తానీ సంగీతం నేర్చుకున్నారు. గజల్ గాయకుడిగా సంగీత ప్రపంచాన్ని ఓలలాడించిన పంకజ్ ఉధాస్, పలు బాలీవుడ్ పాటలకూ గాత్రదానం చేశారు. చిఠ్ఠీ ఆయీహై (నామ్), జియే తో జియే కైసే (సాజన్), ఆజ్ ఫిర్ తుమె పే ప్యార్ ఆయా హై (దయావన్), ఛుపానే భీ నహీ ఆతా (బాజీగర్) వంటి పాటలు ఆయన గళంలోంచి వెలువడినవే.

## పొలిటికల్ సీజన్ దెబ్బ.. థియేటర్లకు ఆడియన్స్ కరువు..!



మామూలుగానే కొన్ని రోజులుగా పెద్ద సినిమాలు లేక థియేటర్లకు జనం రావడం లేదు. దానికి తోడు ఇప్పుడు పొలిటికల్ సీజన్ కూడా మొదలు కావడంతో థియేటర్ల వైపు రావడానికి ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. వాళ్లని థియేటర్స్ వరకు రప్పించే సినిమాలు ఈ మధ్య కాలంలో విడుదల కాలేదు. అందుకే జనం కూడా ఇళ్లలోనే ఉండిపోతున్నారు. దానికి తోడు ఓటిటిలో మంచి మంచి సినిమాలు విడుదల అవుతుండడంతో థియేటర్స్ వరకు రావడానికి ఎవరు పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఏపీలో ఎన్నికలకు ఇంకా నెలన్నర సమయం ఉన్నా కూడా.. ఇప్పటికే పొలిటికల్ హీట్ బాగా నడుస్తుంది.అంతేగాక జనసేన, తెలుగుదేశం సీట్ల వ్యవహారం కూడా ఆసక్తి కలిగిస్తుంది. ఇవన్నీ పక్కన పెడితే ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేల్చుకోవడం.. ఎన్నికల ప్రచారాలు ఇలా హడావిడిగా నడుస్తుంది వ్యవహారం. అందుకే థియేటర్స్ వైపు చూడడానికి ఆడియన్స్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కచ్చితంగా వాళ్లను థియేటర్ వరకు రప్పించే సినిమాలు వస్తే ఇల్లు దాటి అడుగు బయట పెడతారు. కానీ అలాంటి సినిమా రావడానికి ఇంకా ఎన్ని రోజులు పడుతుందనేది ఆసక్తికరంగా మారింది. మార్చి 1న వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలెంటైన్ విడుదల కానుంది. ఈ సినిమాపై మొన్నటి వరకు పెద్దగా అంచనాలు లేకపోయినా కూడా.. ట్రైలర్ చూసిన తర్వాత గ్రాఫ్ బాగా పెరిగింది. ఓపెనింగ్స్ కూడా భారీగానే వచ్చేలా కనిపిస్తున్నాయి. అయితే తెలంగాణ వరకు పరిస్థితి బాగానే ఉన్నా ఏపీలో మాత్రం ఎంతవరకు థియేటర్స్ కు ఆడియన్స్ వస్తారు అనేది ఆసక్తికరంగా మారింది.ఎన్నికలు అయ్యేంత వరకు పరిస్థితి ఇలాగే ఉంటే మాత్రం ఖచ్చితంగా డిస్టిబూటర్లకు భారీ నష్టాలు తప్పవు. ఆల్రెడీ సంక్రాంతి సినిమాలు భారీగా వసూలు చేసిన తర్వాత.. ఫిబ్రవరిలో వచ్చిన ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. గుంటూరు కారం, హనుమాన్, నా సామిరంగా కలిసి దాదాపు 500 కోట్లకు పైగా వసూలు చేశాయి. కానీ ఫిబ్రవరిలో వచ్చిన అన్ని సినిమాలు కలిపి కనీసం 50 కోట్ల షేర్ కూడా తీసుకురాలేదు. ఇక మార్చిలో కూడా పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇండస్ట్రీ సిట్యుయేషన్ మరింత దారుణంగా మారడం ఖాయం.రాబోయే 15 రోజుల్లో ఆపరేషన్ వాలెంటైన్, గామి, భీమా లాంటి సినిమాలు వస్తున్నాయి. కానీ వాటికి ఓపెనింగ్స్ తీసుకొచ్చే సత్తా ఉందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. మార్చి 29న టిల్లు స్క్వేర్.. ఏప్రిల్ 5న విజయ్ దేవరకొండ ఫ్యామిలీ స్టార్ వస్తున్నాయి. ఇవి వచ్చేవరకు ఇండస్ట్రీలో పొలిటికల్ సీజన్ అలాగే నడిచేలా కనిపిస్తోంది. మరోవైపు ఏప్రిల్ మూడో వారం వరకు ఎన్నికల హడావిడి ఇలాగే ఉంటుంది. మేలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత గాని పొలిటికల్ హీట్ తగ్గదు. అప్పటి వరకు ఇండస్ట్రీ పడుతూ లేస్తూ ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి.


## 'భూతద్ధం భాస్కర్ నారాయణ' మూవీ బిగ్ టికెట్‌ను లాంచ్ చేసిన ఎమ్మెల్యే హరీష్ రావు



టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 1వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. ఈ నేపథ్యంలో మూవీ బిగ్ టిక్కెట్‌ను బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీష్ రావు లాంచ్ చేశాడు. అనంతరం మాట్లాడుతూ.. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు.ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. కర్ణాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ హత్యలు ఎవరు చేశారు అని కనిపెట్టే డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్రలో శివ కందుకూరి నటిస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్‌గా రానున్న ట్రైలర్ ప్రస్తుతం యుట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

## అలా చేస్తే ఖబడ్దార్... మోహన్ బాబు హెచ్చరిక

తన పేరును కొందరు వ్యక్తులు రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని ప్రముఖ నటుడు మోహన్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీకి చెందినవారైనా తన పేరును స్వప్రయోజనాలకోసం వాడుకోవద్దనీ, అలా చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈమేరకు ఆయన ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు.'మనం అనేక రకాల భావావేశాలు ఉన్న వ్యక్తుల ప్రపంచంలో జీవిస్తున్నాం. ఎవరి అభిప్రాయాలు వారివి. అది వారి వారి వ్యక్తిగతం. చేతనైతే నలుగురికి సాయపడడంలోనే దృష్టి పెట్టాలిగానీ, సంబంధం లేనివారిని రాజకీయ పార్టీలలోకి, వారి వారి అనుబంధ సంస్థల్లోకి తీసుకురావడం బాధాకరం' అంటూ ఆయన పేర్కొన్నారు.





రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616

email:
telanganaveenaofficial@gmail.com
Website:
https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written